


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 52 | 02-05-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00


# ఆర్టీసికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రభుత్వంలో సంస్థ విలీనంతో చిత్తశుద్ధి చాటాం

## మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరి వారు సమ్మె పట్టించుకోకుండా ఉండలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

వార్త 2లో





## ముంబైలో డ్రగ్స్ ముఠా అరెస్ట్

### రూ.1,745 కోట్ల విలువైన కొకైన్ స్వాధీనం

### ఎక్స్ వేదికగా హోంమంత్రి అమిత్ షా వెల్లడి

ముంబయిలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఛేదించింది. ఆ ముఠా నుంచి రూ.1,745 కోట్ల విలువైన కొకైన్‌ను ఎన్‌సీబీ స్వాధీనం చేసుకుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడే ముఠాలను అణచివేయాలని నిర్ణయిం చుకున్నట్లు అమిత్‌షా తెలిపారు.

2




## పెట్రో ధరలు పెంచడం లేదు

దేశంలోని వాహనదారులకు, సామాన్య వినియోగదారులకు ఊరటనిచ్చే వార్తను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని సవరించినప్పటికీ, పెట్రోల్, డీజిల్ ధరలలో ప్రస్తుతానికి ఎలాంటి మార్పు ఉండబోదని, అవి స్థిరంగానే కొనసాగుతాయని స్పష్టం చేసింది.

2



## పవన్ ఖేరాకు సుప్రీంలో ఊరట

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు

కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరాకు భారీ ఊరట లభించింది. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ భార్యపై వ్యాఖ్యల కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ జారీ చేసింది. ఈ క్రమంలో ఖేరాకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. అస్సాం సీఎం సతీమణి రిణికి భూయాన్ శర్మకు పలు పాస్‌పోర్టులు, విదేశాల్లో ఆస్తులు ఉన్నాయంటూ ఖేరా చేసిన ఆరోపణలపై ఆమె ఫిర్యాదు మేరకు గువాహటిలో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పవన్ ఖేరా చేసిన అభ్యర్థనను గువాహటి హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది.

2




## నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

### నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది

### దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్

### డ్రగ్స్ నియంతరణకు మరింత కఠిన చర్యలు

### డిజిపిగా సివి ఆనంద్ ప్రమాణస్వీకారం



తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.

## రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

### సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది

### 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు

### కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్

### బిఆర్ఎస అధికారంలో ఉండగా కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం

### మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే

### మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



వార్త 2లో

## ఉపాధి కూలీలతో కలసి పనిచేసిన సీతక్క

**ములుగు,**

మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవపూర్‌లో ఉపాధి హామీ పనుల్లో పలుగు పట్టి కార్మికులతో కలిసి మంత్రి సీతక్క పనులు చేశారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని ఉదయం 10 గంటల వరకు పనులు ముగించుకొని ఇళ్లకు తిరిగి వెళ్లాలని కూలీలకు మంత్రి సీతక్క సూచించారు.



## గ్యాస్ ధరల పెంపు సామాన్యుడిపై భారం

### ఏకంగా రూ.993లకు పెంచడం దుర్మార్గం

### కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం అమాంతం పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని తెలంగాణ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై మంత్రి ఫైర్ అయ్యారు. గ్యాస్ ధర పెంపుతో సామాన్యుడిపై పెను భారం మోపారంటూ ఆగ్రహించారు. 19 కేజీల గ్యాస్ సిలిండర్ ధరను రూ.993లకు అంటే సుమారు వెయ్యి రూపాయలకు పెంచడం దుర్మార్గమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఒక్కసారిగా 30 నుంచి 35 శాతం పెంచడంతో హోటళ్లు, రెస్టారెంట్లతో సహా చిన్నచిన్న వీధి వ్యాపారులపైనా తీవ్ర ప్రభావం పడనుందని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసి 24 గంటలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తీవ్ర విమర్శలు గుప్పించారు. కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో సామాన్యుల జీవన ప్రమాణాలపై కోలుకోలేని దెబ్బ పడిందని మంత్రి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా, కమర్షియల్ గ్యాస్ ధరను పెంచుతూ మోదీ సర్కార్ ఈరోజు ఉదయం ఉత్తర్వులు జారీ చేసింది. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ.993 పెంచింది. దీంతో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో 19 కేజీల సిలిండర్ ధర రూ.3071.50కి చేరింది. కేంద్రం నిర్ణయంపై దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ ప్రభుత్వం యథావిధిగా ధరలు పెంచేసిందని ఆగ్రహిస్తున్నాయి. సామాన్యుడి నడ్డి విరిచేలా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

### సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది

### 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు

### కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్

### బిఆర్ఎస అధికారంలో ఉండగా కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం

### మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే

### మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్







**హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయిల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు



చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్ధత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పుచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.



# ఆర్టీసికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రభుత్వంలో సంస్థ విలీనంతో చిత్తశుద్ధి చాటాం

### మేడే ఉత్సవాల్లో

### మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట అక్షరకలం ప్రతినిధి**

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరి వారు సమ్మె పట్టించుకోకుండా





ఉండలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గం కార్మిక సంఘాలతో చర్చించి పలు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకున్నామని ప్రస్తావించారు. ఈ సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని వెల్లడించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు, కార్మికులకు 11 శాతం పీఆర్సీ ప్రకటించామని స్పష్టం చేశారు. త్వరలోనే కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పక్రియను గుర్తింపు పొందిన సంఘం అధికారుల కమిటీ పూర్తి చేస్తుందని తెలిపారు. ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తాము వ్యవహరిస్తున్నామని అన్నారు. ఆర్టీసీపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, కేబినెట్ మంత్రులు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో కొత్తగా 380 రూట్‌లలో కొత్తబస్సులు నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. 7 లక్షల మంది ప్రయాణికులకు కనెక్టివిటీ పెంచామని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రవాణా శాఖ మంత్రిగా.. ప్రభుత్వానికి వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. హక్కుల కోసం ఏవిధంగా పోరాడామో సంస్థ అభివృద్ధికి కార్మికులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.



# నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

### నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది

### దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్

### డ్రగ్స్ నియంతరణకు మరింత కఠిన చర్యలు

### డిజిపిగా సివి ఆనంద్ ప్రమాణస్వీకారం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు



తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సీవీ ఆనంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చడం కోసం పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ పోలీస్‌గా గుర్తింపు పొందిందని.. బ్రాండ్ ఇమేజ్ సాధించిందని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలు కాపాడటంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సూచించారు. కేసుల దర్యాప్తులో టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డీజీపీ తెలిపారు. గతంలో కంటే ఇప్పుడు నేరాల్లో మార్పులు వచ్చాయని, ప్రస్తుతం సైబర్ నేరాలు భారీగా పెరిగాయన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయడంలో జిల్లా ఎస్పీల పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ సమస్య ఇప్పుడు సమాజంలో విస్తరించిందని.. దాన్ని అరికట్టడం కోసం ఈగిల్, నార్కోటిక్స్ సెల్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు టాప్ ప్రయారిటీ ఇస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేయబోతున్నట్లు సీవీ ఆనంద్ ప్రకటించారు. మహిళల సేఫ్టీ, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలు వ్యవస్థీకృత నేరాలుగా మారాయని.. వీటిపై ప్రత్యేక దృష్టి పెడతామని డీజీపీ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే ప్రమాదాలపై కూడా పోలీసు శాఖ మరింత దృష్టి సారిస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖలో పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నక్సలైట్ల నిర్మూలన కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్, సరైన విధంగా పోలీస్ శాఖలో వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని.. రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్‌లో మార్పులు తీసుకొస్తామని డీజీపీ తెలిపారు. పోలీస్ శాఖలో అధికారులు.. సంప్రదాయాలు, మర్యాదలు మరచిపోతున్నారని సీవీ ఆనంద్ అన్నారు. వాటిని గుర్తు చేసి, అధికారులు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేర దర్యాప్తులో సీసీ కెమెరాలపై మాత్రమే ఆధారపడటం సరికాదని.. సీన్ ఆఫ్ అఫెన్స్‌లో దొరికిన ఆధారాలతోనే కేసులను ఛేదించే పాత పద్ధతులను మళ్లీ తీసుకొస్తామని స్పష్టం చేశారు. గోవధపై పోలీసులే చర్యలు తీసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులు రోడ్లపైకి రావొద్దని సీవీ ఆనంద్ హెచ్చరించారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

# ముంబైలో డ్రగ్స్ ముఠా అరెస్ట్

### రూ.1,745 కోట్ల విలువైన కొకైన్ స్వాధీనం

### ఎక్స్ వేదికగా హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**ముంబయి, అక్షరకలం ప్రతినిధి**

ముంబయిలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఛేదించింది. ఆ ముఠా నుంచి రూ.1,745 కోట్ల విలువైన కొకైన్‌ను ఎన్‌సీబీ స్వాధీనం చేసుకుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడే ముఠాలను అణచివేయాలని నిర్ణయించుకున్నట్లు అమిత్‌షా తెలిపారు. ఇందులోభాగంగా.. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాపై ఉక్కుపాదం మోపిందన్నారు. ముంబయిలో రూ.1,745 కోట్ల విలువైన 349 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఒక చిన్న సరకును గుర్తించి.. దానినుంచి ఒక భారీ నెట్‌వర్క్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ విజయానికి గాను ఎన్‌సీబీ బృందాన్ని ఆయన అభినందించారు. కాగా.. అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం అనుచరుడు సలీమ్ డోలాను ఇటీవల తుర్కియే నుంచి భారత్‌కు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

# పెట్రో ధరలు పెంచడం లేదు

### ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ వెల్లడి

**న్యూఢిల్లీ,**

దేశంలోని వాహనదారులకు, సామాన్య వినియోగదారులకు ఊరటనిచ్చే వార్తను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని సవరించినప్పటికీ, పెట్రోల్, డీజిల్ ధరలలో ప్రస్తుతానికి ఎలాంటి మార్పు ఉండబోదని, అవి స్థిరంగానే కొనసాగుతాయని స్పష్టం చేసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల ఒడిదొడుకులు, ప్రభుత్వ పన్నుల సవరణలు జరిగినప్పటికీ, సామాన్య వినియోగదారులపై అదనపు భారం పడకుండా చమురు సంస్థలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ప్రభుత్వం ఇటీవల ఎక్సైజ్ సుంకంలో కొన్ని మార్పులు చేసినప్పటికీ, ఆ ప్రభావాన్ని వినియోగదారులకు బదిలీ చేయకూడదని ప్రభుత్వం, చమురు కంపెనీలు నిర్ణయించాయి. ఇంధన సరఫరా గొలుసులో స్థిరత్వాన్ని కాపాడతామని, పంపిణీలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హామీ ఇచ్చింది. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న తరుణంలో, ఇంధన ధరలు పెరగకపోవడం అనేది రవాణా రంగంపై సానుకూల ప్రభావం చూపుతుంది. తద్వారా కూరగాయలు, ఇతర నిత్యావసరాల రవాణా ఖర్చులు పెరగకుండా ఉంటాయి. అంతర్జాతీయంగా ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతలు, కాల్పుల విరమణ వంటి పరిణామాల వల్ల చమురు మార్కెట్‌లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ, దేశీయంగా ధరలను నియంత్రణలో ఉంచడం గమనార్హం.

# పవన్ ఖేరాకు సుప్రీంలో ఊరట..షరతులతో కూడిన బియెల్ మంజూరు

**న్యూఢిల్లీ,**

కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరాకు భారీ ఊరట లభించింది. అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ భార్యపై వ్యాఖ్యల కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ జారీ చేసింది. ఈ క్రమంలో ఖేరాకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. అస్సాం సీఎం సతీమణి రిణికి భూయాన్ శర్మకు పలు పాస్‌పోర్టులు, విదేశాల్లో ఆస్తులు ఉన్నాయంటూ ఖేరా చేసిన ఆరోపణలపై ఆమె ఫిర్యాదు మేరకు గువాహటిలో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పవన్ ఖేరా చేసిన అభ్యర్థనను గువాహటి హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుచేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా విచారణకు సహకరించాలని, పిలిచినప్పుడు పోలీసుల ముందు హాజరుకావాలని పవన్‌ఖేరాను న్యాయస్థానం ఆదేశించింది. సాక్ష్యాలు తారుమారు చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదని పేర్కొంది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని కూడా స్పష్టం చేసింది. ఇక, విచారణ సమయంలో అవసరమని భావిస్తే.. అదనపు షరతులు విధించే స్వేచ్ఛ ట్రయల్ కోర్టుకు ఉందని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది.

# మరోసారి పేలుళ్లతో దద్దరిల్లిన నోష్ ఫార్మా కంపెనీ







## మే డే నాడే కార్మికుల రక్తతర్పణం

### 9 మంది కార్మికులకు తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి పరిస్థితి విషమం

### చికిత్స పొందుతూ బొడ్డు బాలకృష్ణ అనే కార్మికుడు మృతి

### ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్

అక్షరకలం చిట్యాల

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమనేడు పరిసరాల్లోని నోష్ ల్యాబ్ ఫార్మా కంపెనీ ప్రమాదకరంగా మారుతోంది. లాభాలే ధ్యేయంగా సాగుతున్న యాజమాన్య నిర్లక్ష్యం, కార్మికుల పాలిట శాపంగా మారుతోంది. సరిగ్గా నెల రోజుల వ్యవధిలోనే రెండోసారి రియాక్టర్ పేలడం ఇక్కడి భద్రతా వైఫల్యాలకు అద్దం పడుతోంది.

### మే డే నాడే విషాదం....

ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం 'మే డే' వేడుకలు జరుపుకుంటుంటే, నోష్ ల్యాబ్ యాజమాన్యం మాత్రం నిబంధనలకు విరుద్ధంగా కార్మికులతో పనులు చేయించింది. ఈ క్రమంలోనే ఒక్కసారిగా రియాక్టర్ పేలడంతో తొమ్మిది మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల్లో ఒకరి



పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో చికిత్స పొందుతూ బాలకృష్ణ అనే కార్మికుడు మృతి చెందాడు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

### 20 రోజుల వ్యవధి లో రెండో ఘటన

ఈ కంపెనీలో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారుతుండటం స్థానికంగా ప్రజలు తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది.. గత నెల ఏప్రిల్ 9 తేదీన ఇదే కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఆ చేదు జ్ఞాపకాలు మరువకముందే, సరిగ్గా 20 రోజుల లోపే మళ్లీ భారీ పేలుడు సంభవించింది.

### నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న నిరసనలు

కంపెనీ లో వరుస ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, యాజమాన్యం కళ్లు తెరవకపోవడంపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా, పైగా సెలవు దినాల్లో కూడా ఒత్తిడి తెచ్చి పనులు చేయించడం వల్లే ఈ ఘోరం జరిగిందని స్థానిక ప్రజలు, బాధితుల, బంధువులు ఆరోపిస్తున్నారు.

### ప్రశ్నార్థకంగా భద్రత...

వరుసగా పేలుళ్లు సంభవిస్తున్నా తనిఖీలు చేపట్టాల్సిన యంత్రాంగం ఏం చేస్తోంది అని ,వీ అమాయక కార్మికుల ప్రాణాలకు విలువేది అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు

### కఠిన చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తుల ధర్నా..

నోష్ ల్యాబ్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వరుస ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆ కంపెనీ లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేసి, సమగ్ర విచారణ జరపాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, భారీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని అన్ని ఫార్మా కంపెనీల్లో తక్షణమే థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని పరిశ్రమలు సమాజానికి చేటు అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించి కఠినంగా వ్యవహరించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

### చట్టపరమైన చర్యలు...

ఈ ప్రమాద స్థలాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, పరిశీలించారు. ప్రమాదానికి కారణాలు కోసం సమగ్ర విచారణ చేస్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులను ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి విచారణకు ఆదేశించామని, నివేదిక రాగానే నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మూడు బైకులు ఢీకొన్న భయానక ప్రమాదం -- నంచర్ల గేట్ వద్ద నలుగురికి తీవ్ర గాయాలు

మహమ్మదాబాద్ , మే 1( అక్షర కలం ) :



నంచర్ల గేట్ వద్ద సోమరిపోతుగా సాగుతున్న ట్రాఫిక్ ఒక్కసారిగా విషాదంగా మారింది. మూడు బైకులు ఒకదానికొకటి ఢీకొన్న ప్రమాదంలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిలో మురళి (23), తండ్రి హనుమంతు, సూరాపల్లి గ్రామం, కోస్గి మండలం. ఇతనికి వెన్నుపూసతో పాటు కుడిచేతి, కుడికాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. కేశవ్ (22), తండ్రి చిన్నప్ప, సూరాపల్లి గ్రామం, కోస్గి మండలం. శరీరంపై పలుచోట్ల గాయాలయ్యాయి. రాజు (40), చౌదర్పల్లి గ్రామం, మహమ్మదాబాద్ మండలం. కాలికి గాయం కాగా, శరీరంపై ఇతర గాయాలు ఉన్నాయి. దేవిబాయి (33), భర్త రాజు నాయక్, చౌదర్పల్లి గ్రామం, మహమ్మదాబాద్ మండలం. ఈమెకు వెన్నుపూసకు గాయం కాగా, శరీరంపై కూడా గాయాలయ్యాయి. ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎమ్టీ జనమ్మ, పైలట్ అక్బర్ గాయపడిన వారికి అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్థానికులు మాత్రం రోడ్డు భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.


## శ్రమనే నమ్ముకున్న రోళ్లకల్ యువత జిల్లాకే ఆదర్శం --- గోలి గిరి



అక్షరకలం దేవరకొండ

ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, వ్యవసాయ రంగంలో 'దొండ పందిరి' నిర్మాణ కార్మికులుగా రాణిస్తున్న రోళ్లకల్ యువత జిల్లాకే ఆదర్శమని సీఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి కొనియాడారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా శుక్రవారం రోళ్లకల్లులో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఎంఏ, బీఈడీ వంటి ఉన్నత చదువులు చదివినా, ఖాళీగా ఉండకుండా దొండ సాగు విస్తరణలో యువత చూపుతున్న చొరవ అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో భాగంగా 50 మంది కార్మికులకు గోలి గిరి డ్రెస్ కోడ్ (దుస్తులు) పంపిణీ చేశారు. ఎండల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూనే, ప్రమాదవశాత్తు ఏదైనా ఆపద కలిగితే కార్మికులకు తన వంతుగా ప్రమాద బీమా కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులు ఐక్యంగా ఉండి శ్రమ దోపిడీని అడ్డుకోవాలని, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారేపల్లి రమేష్, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పచ్చిపాల అంజయ్య, గణపురం రఘు, దొండ పందిరి నిర్మాణ సంఘం అధ్యక్షులు పచ్చిపాల నరసింహ, ఇతర కార్మికులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వచ్చి తిరిగి వెళుతూ అనంత లోకాలకు



### --లారీని ఢీ కొన్న కారు.. స్పాట్ లో నలుగురు మృతి

### ---మరో ఇద్దరి పరిస్థితి విషమం, ఆసుపత్రి కి తరలింపు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి శుక్రవారం దర్శనం చేసుకుని కారులో తిరిగి వెళుతూ ఓఆర్ఆర్ ఎగ్జిట్-16 దగ్గర ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన సంఘటన లో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నారు. మరో మహిళ పరిస్థితి విషమం ఉంది. పెద్ద గోల్కొండ నుంచి శంషాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.టి ఎస్ 23 ఎఫ్ 2298 నెంబర్ గల కారు అతివేగంగా వెళ్తూ లారీని డీ కొట్టినట్లు సమాచారం. కారు డ్రైవర్ అజాగ్రత్తగా, అతి వేగంగా కారు నడిపి ప్రమాదానికి కారణమైనట్లు తెలుస్తోంది.ఈ సంఘటనలో కారు నుజ్జునుజ్జు అయింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అక్షర కలం బీబీనగర్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పట్టణంలోని 10వ వార్డ్ కి చెందిన లేదెళ్ల శివ కుమార్ వైద్య ఖర్చుల కింద మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూపాయలు 50,500/ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యులు సోమ శివకుమార్ లబ్ధిదారునికి అందించారు.

## యాదాద్రి కలెక్టరేట్ లో అధికారికంగా మే డే వేడుకలు

తెలంగాణ ప్రభుత్వం మొదటిసారిగా మే డే వేడుకల నిర్వహణ

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మే డే వేడుకలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, భద్రత మరియు సంక్షేమాన్ని నిర్ధారించడానికి కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడం యొక్క ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. ఐటీఐ మరియు ఏటీసీ శిక్షణా కార్యక్రమాల కింద, యువతలో నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహిస్తూ, శిక్షణార్థులకు యూనిఫాం మద్దతుతో పాటు నెలకు ?2000 స్టైఫండ్ అందిస్తున్నారన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మరియు వృత్తి మార్గదర్శకత్వం కల్పించడంలో చురుకుగా పనిచేస్తోందన్నారు.నైపుణ్యం గల కార్మికులకు విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన టామ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ)పై అవగాహన కల్పించారు. అధికారులు కార్మిక శాఖ యొక్క వివిధ సంక్షేమ పథకాలను, ముఖ్యంగా భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల (దీూజబౌ) కోసం ఉద్దేశించిన వాటిని వివరించారు.అలాగే, సామాజిక భద్రతా ప్రయోజనాలను పొందడానికి లేబర్ కార్డ్ నమోదు చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖులు కార్మికులను ప్రోత్సహించారు మరియు వారి సంక్షేమం, అభివృద్ధికి నిరంతర మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ , ఆర్డీవో కృష్ణారెడ్డి , క్రీడా మరియు యువజన శాఖ అధికారి ధనంజనేయులు, జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి,ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, ఈఎస్ఐ డాక్టర్, సహాయ కార్మిక అధికారి, హరికృష్ణ, ఐటీఐ ప్రిన్సిపాల్, ఐఎన్టీయూసీ మరియు ఎలక్ట్రీషియన్ యూనియన్ భువనగిరి, ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు.




## నేడు న్యాక్ సెంటర్ లో మెగా జాబ్ మేళా

ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగులకు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ విజ్ఞప్తి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న జాబ్ మేళాలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని" న్యాక్" కేంద్రంలో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. సుమారు 124 కంపెనీలు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయని, రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాబ్ మేళాను ప్రారంభించనున్నారని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యపేట జిల్లాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున జాబ్ మేళాకు హాజరై ఉద్యోగాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఇంటర్ మొదలుకొని పిజి వరకు చదివిన నిరుద్యోగ యువతకు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, సుమారు 5000 మంది వరకు ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జాబ్ మేళా పై ఇదివరకే విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగిందని, అలాగే అధికారులతో పాటు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామపంచాయతీల వరకు జాబ్ మేళా విషయాన్ని తీసుకువెళ్లి ఎక్కువ మంది నిరుద్యోగ యువత హాజరయ్యేలా చూడాలన్నారు. మ్యానుఫ్యాక్చరింగ్, బ్యాంకింగ్, డిజిటల్ మీడియా, ఫైనాన్స్, హెల్త్ కేర్, ఐటి, బిజినెస్ సర్వీసులు, కస్టమర్ సేవలు, లాజిస్టిక్స్, హాస్పిటల్ రంగాలలో ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందవచ్చని ఆయన చెప్పారు.

## బుద్ధవనం ప్రపంచ బౌద్ధ శాంతి కేంద్రం.... పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు...

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ




తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం ప్రపంచ బౌద్ధ పర్యాటక వారసత్వ కేంద్రముగా గుర్తింపు పొందిందని త్వరలోనే మరిన్ని అంతర్జాతీయ బౌద్ధారామాలు ఇక్కడ కొలువు తీరబోతున్నాయని పర్యాటక సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. బుద్ధవనములో శుక్రవారం నిర్వహించిన 2570వ బుద్ధ పూర్ణిమ ఉత్సవాలను ముఖ్య అతిథిగా ఆయన హాజరై జాతకవనములో అన్ని హంగులతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దటానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. ఈ ప్రపంచానికి భారత్ అందించిన అనేక బహుమతుల్లో బౌద్ధమతం ప్రత్యేకమైనది అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది జీవితాల్లో బుద్ధ భగవానుని బోధనలు వెలుగులు నింపుతూనే ఉన్నాయి. గౌతమ బుద్ధుని జీవిత సందేశం ప్రస్తుత కాలానికి వర్తిస్తుంది ముఖ్యంగా శాంతి మనతోనే మొదలవుతుందని ఆయన బోధించారు మనల్ని మనం జయించుకోవడమే గొప్ప విజయం అని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఉద్రిక్తతలు సంఘర్షణలు ఎదుర్కొంటున్న ఈ నేపథ్యంలో గుద్ధ భగవానుని బోధనలు మరింత ప్రాముఖ్యత సంతరించుకున్నాయి మాధ్యమిక వాదాన్ని ప్రబోధించిన ఆచార్య నాగార్జున నడయాడినటువంటి నేల ప్రపంచ శాంతి కేంద్రంగా విరాజిల్లుతుంది. బుద్ధుని సందేశాన్ని బౌద్ధమతస్తులే కాదు మతాలకతీతంగా కులాలకు అతీతంగా అందరం పాటించాలి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# శ్రమదోపిడీని ప్రోత్సహిస్తున్న పాలకులు !

శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. కార్మిక లోకాన్ని తట్టి లేపిన విప్లవకారుడు శ్రీశ్రీ. అయితే దేశంలో ఐటి విప్లవం వచ్చిన తరవాత పాలకులు కార్మికులను పట్టించుకోవడం మానేశారు. నేటికీ వారి బతుకులు ఛిద్రం అవుతున్నా కనీసం పలకరింపులు, సానుభూతి వచనాలు లేవు. ఇప్పుడు కార్మికులంటే కేవలం కర్మాగారాల్లో పనిచేస్తున్నవారే కాదు. రోడ్డుమీద పడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కార్మికులే. వారికి ముఖ్యంగా ఆరోగ్య, ఆర్థిక భద్రత లేదు. ఆకాశ హర్మ్యాలను కడుతున్నా.. కుటుంబానికి దూరంగా ఊడిగం చేస్తున్నా కూలీ తప్ప పెద్దగా ప్రయోజనాలు కలగడం లేదు. వీరందరికీ ప్రధానంగా ఆరోగ్య వసతి, పెన్షన్ పథకాలు కలగాలి. పనిచేసే ప్రతి ఒక్కరినీ కార్మికులుగా చూడాలి. వారికి విద్య,ఆరోగ్య, పెన్షన్ భద్రత వంటి కనీస సౌకర్యాలు కలగాలి. అలాగే అసంఘటిత కార్మికులను ఆదుకునే ప్రయత్నాలు చేయాలి. పాలకులంతా ఎసి కార్లలో, విమానాల్లో తిరుగుతూ.. ఎసి బంగలాల్లో నివస్తున్నారు. వీరికి సామాన్యుల కష్టాలు తెలియడం లేదు. ప్రజలు కట్టిన పన్నులతో జల్సాలు చేస్తున్నారు. సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే. ఆ శ్రమే వెట్టిచాకిరికి గురవుతోంది. శ్రామికుడు దోపిడీకి గురవుఉతన్నాడు. పరిస్థితులు ఇలాగే ఉంటే.. కష్టించి పని చేసే చేతులు పిడికిళ్లు బిగిస్తాయని గుర్తించాలి. ఉద్యమాలు పుట్టుకొస్తాయి. కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మే డే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. భారతదేశంలో చాలా ఆలస్యంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నాము. 1923 మే 1వ తేదీన మద్రాసులో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో తొలిసారి ఈ వేడుకలను జరుపుకున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1వ తేదీని సెలవు దినంగా పాటించడం మొదలు పెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి. కార్మిక దినోత్సవం సందర్భంగా చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించి అనేక సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. అలాగే సంక్షేమ పథకాల అమలుకు, నిరసన ప్రదర్శనలకు మే 1వ తేదీ వేదికగా మారింది. ముఖ్యంగా మేడే రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన గుర్తింపు ఇచ్చి వారిని సన్మానించడం చేస్తున్నాం. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మనదేశంలో ఇతర దేశాల కంటే ముందే కలకత్తాలో కార్మికుల పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ దేశంలో మే డే ను పాటించారు. ఆ తర్వాత 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప్పటి నుంచి కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. దీంతో మే డే పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. మనదేశంలో అసంఘటిత రంగం పూర్తిగా నిరాదరణకు గురవుతోంది. నిర్మాణ, వ్యవసాయ, గిర కార్మిక రంగాలు పూర్తిగా వెలివేయ వడ్డాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి పాలకులు ముందుకు రావాలి. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయి స్తున్నారు. ఐటి రంగంలో పనిచేస్తున్న విద్యావంతులైన యువత శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఇప్పుడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. అందుకే అనేక సంస్థల్లో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికమైనారు. అంతేకాకుండా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోయింది. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి. అందుకే ప్రైవేట్ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడంలేదు. ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైనవి శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.




# కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.....
## టీజీ ఐ ఐ సి చైర్‌పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సంగారెడ్డి శుక్రవారం నాడు కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర అమోఘమని అన్నారు. సమాజ నిర్మాణంలో కార్మికులు కీలక శక్తిగా నిలుస్తారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి భద్రత, న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు గౌరవంతో జీవించేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు. అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కార్మికులు తమ పనుల్లో భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో పని చేసే కార్మికుల రక్షణ కోసం తీసుకునే జాగ్రత్తలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, అవగాహనతో పనిచేస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో కొందరు కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి ,అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

### సమతుల ఎ ఎరువుల వాడకంతో మేలైన లాభాలు: శాస్త్రవేత్తలు డాక్టర్ శాంతి, డాక్టర్ గీత

అక్షర కలం హైదరాబాద్




సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం లోని నిజాంపేట్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదులోని రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ నుండి శాస్త్రవేత్తలు డా. ఎం. శాంతి, డా. అమరపల్లి గీత హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసేటప్పుడు నాణ్యమైన, అధిక దిగుబడి నాణ్యత సాధించేందుకు ఎరువుల వినియోగంలో మెలకువలు పాటించాలని కోరారు. అలాగే విచక్షణ రహితంగా ఎరువుల వాడకం, అధిక ఎరువులు వాడకంతో జరిగే అనర్థాలు వివరించారు. మేలైన పంటల సాగు విధానాలు, ఆధునిక పద్ధతిలో వ్యవసాయ సాంకేతిక విధానాలు, సమగ్ర పంట నిర్వహణపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. రైతులు సాగులో ఎదురవుతున్న సమస్యలను శాస్త్రవేత్తలతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలు వేసుకోవాలని అన్నారు. సేమ్ టు ఎరువుల వినియోగం పెరిగితే మేలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావ్య , బాచుపల్లి, నిజాంపేట్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీ, లక్ష్మీకాంత్, రైతులు సప్నానాయక్, సంఘవి సంగయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

### డ్రగ్స్ రహిత తెలంగాణ ముఖ్యమంత్రి లక్ష్యం..
### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

జగిత్యాల మే 1 (అక్షర కలం)





బాలల సంరక్షణ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఆరేళ్లలోపు పిల్లలు అంగవైకల్యానికి గురికాకుండా చూడాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'బాల భరోసా' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం 'మే' డే వేడుకలతో పాటు బాల భరోసా కార్యక్రమం మరియు నశముక్త్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి ఆరేళ్ల వయసు వచ్చే వరకు చిన్నారులు వివిధ రకాల వ్యాధుల బారిన పడి అంగవైకల్యానికి గురవుతున్నారని, తెలంగాణ సమాజానికి భవిష్యత్తులో సిబ్బంది జరుగుతుందని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'బాల భరోసా' అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సున్నా నుండి ఆరు ఏళ్ల వయసున్న చిన్నారులను వివిధ రకాల పరీక్షలు చేసి లోపాలు ఉంటే మెడికల్ ట్రీట్మెంట్ అందించి ఎలాంటి వైకల్యం రాకుండా చూడడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 18 లక్షల మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో పలువురికి లోపాలను గుర్తించామని. వీరికి వైద్యం అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. స్థానికంగా వైద్యం అందుబాటులో లేకుంటే హైదరాబాద్ లో చికిత్సలు అందిస్తామని మంత్రి తెలిపారు. మేడే సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలిచి పనిచేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే కేవలం మూడు రోజుల్లోనే సమస్యకు పరిష్కారం చూపించామని మంత్రి తెలిపారు. కార్మిక శాఖ ద్వారా అందుతున్న పథకాలను జగిత్యాల జిల్లాలోని అసంఘటిత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో టాంకాం ద్వారా శిక్షణను అందించి జగిత్యాల ప్రాంత యువత విదేశాల్లో ఉద్యోగాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు మంత్రి సూచించారు. నషా ముక్త్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి పోలీసులు ఇతర అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు. ఈగల్ టీం పేరుతో ఒక ఐపీఎస్ అధికారిని నియమించి డ్రగ్స్ నిర్మూలనకు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి తెలిపారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంత్రి పర్యటన సందర్భంగా కలెక్టరేట్ లో మహిళ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేయగా మంత్రి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. పలువురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, స్కూటీలు, ఈ ఆటో రిక్షాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ తో పాటు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# తమ ఉనికిని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పై హరీష్ రావ్ విమర్శలు

అక్షర కలం సిద్దిపేట మే 01:



కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో రైతును రాజు చేయడమే లక్షంగా ముందుకు వెళుతు రైతులకు మంచి జరుగుతుంటే అధి ఓర్వలేని హరీష్ రావ్ నియోజకవర్గం లో రైతులు తమను ఎక్కడ మర్చిపోతారో అనే ఉద్దేశ్యం తో కేవలం తమ ఉనికిని కపాడుకోవడం కోసమే రైతులను తమ అబద్ధాలతో మోసం చేసి రెచ్చగొడుతున్నాడని చిన్నకోడూరు ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ హరీష్ రావ్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణంలో ఉన్నటువంటి వడ్ల కొనుగోలు సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గత 10 ఏండ్ల బి ఆర్ స్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక మంత్రిగా, ఇరిగేషన్ మంత్రి గా వున్నా హరీష్ రావ్ నియోజకవర్గంలో వడగండ్ల వాన కురిసి రైతుల కొనుగోలు సెంటర్లలో వడ్లు కొట్టుకపోయి రైతులు ఏడ్చి గగ్గోలు పెట్టిన ఏనాడూ రైతులను పట్టించుకోలేదని కనీసం నియోజకవర్గంలో వున్నా ఒక్క కొనుగోలు సెంటర్ కు అయినా పోయి రైతులకు భరోసా ఇవ్వలేదని ఇప్పుడు అధికారం కోల్పోయాక రైతులపై కపట ప్రేమ చూపడం సిగ్గుచేటన్నారు. అంతేకాకుండా 2023 సంవత్సరంలో నియోజకవర్గం లో వడగండ్ల వాన కురి పేద్ద ఎత్తున రైతులు పంటలు నష్టపోతే తన అనుచరులను వెంటవేసుకొని ప్రతి గ్రామం తిరిగి ఎకరాకు 10 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వకుండా ఎగనామం పెట్టిన ఘనత చరిత్ర హరీష్ రావ్ కే దక్కుతుందన్నారు కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వంఅని ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి ఆదేశాలతో మా పాలకవర్గం తో కలిసి ప్రతి కొనుగోలు సెంటర్ కు వెళ్ళి రైతులకు కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చివరి గింజ వరకు పారాదర్శకంగా కొనుగోలు చేయడమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్, డైరెక్టర్లు తాళ్లపల్లి రాజు, మాసిరెడ్డి మహిపాల్ రెడ్డి, పాకాల భూపతి రెడ్డి, అనుపాటి విజయ్ కుమార్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు సందబోయిన పరశురాములు ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ నాయకులు ఉడుత జయంత్, గొట్టిపర్తి చందు,కోరిమి రాజు, బర్ల స్వామి, మహంకాళి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజా పాలనలో నెరవేరింది.. చెరుకు శ్రీనివాస్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట మే 01:



దౌల్తాబాద్ మండలం ముబారస్పూర్ గ్రామం లబ్ధిదారులు ఎడెల్లి యాదమ్మ-నరహరి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందే వరకు మా కృషి కొనసాగుతుంది. ప్రజా పాలనలో పేదల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత అని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, తిరుమలపూర్ సర్పంచ్ బండారు లాలు, మాచిన్ పల్లి సర్పంచ్ నాగరాజు, మల్లేశం పల్లి సర్పంచ్, రైతన్న, గోవిందపూర్ సర్పంచ్ దాస్, పాల్గొన్నారు.


# 108 అంబులెన్స్‌లో ప్రసవం -- తల్లి, పాప క్షేమం

గండీడ్ , మే 01.(అక్షర కలం ) :


వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోయినా, సమయానికి స్పందించిన 108 సిబ్బంది చాకచక్యంతో ఓ గర్భిణికి సురక్షిత ప్రసవం జరిపి తల్లి, శిశువు ప్రాణాలను కాపాడిన ఘటన గండీడ్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... కొత్తపల్లి మండలం నిర్జింత గ్రామానికి చెందిన చాకలి భార్గవి (22), భర్త ఆంజనేయులు. ప్రసవ సమయం దగ్గరపడడంతో భార్గవి తన తల్లిగారి ఊరు పగిడాల గ్రామానికి వచ్చింది. ఈ క్రమంలో శుక్రవారం అకస్మాత్తుగా ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. పరిస్థితి విషమంగా మారుతుండటంతో ఆశా వర్కర్ యాదమ్మ వెంటనే అప్రమత్తమై 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఈఎంటీ జానమ్మ, పైలట్ అక్బర్ పరిస్థితిని అంచనా వేసి గర్భిణిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం ప్రారంభించారు. అయితే మార్గమధ్యంలోనే ప్రసవ నొప్పులు మరింతగా పెరగడంతో, సమయోచిత నిర్ణయం తీసుకున్న ఈఎంటీ జానమ్మ అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించారు. భార్గవికి ఇది రెండవ కాన్పు కాగా, పండంటి ఆడ శిశువు జన్మించింది. తల్లి, శిశువు ఇద్దరూ సురక్షితంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. అనంతరం వారిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# క్రికెట్ అకాడమీని ప్రారంభించిన విరాట్ కోహ్లీ



క్రికెట్ గ్రౌండ్‌లో తన అగ్రెసివ్ ఆట తీరుతో ప్రత్యర్థులను వణికించే విరాట్ కోహ్లీ ఇప్పుడు ఒక మంచి ప్రసంగంతో విద్యార్థులకు ఒక మర్చిపోలేని సందేశం ఇచ్చారు. ఢిల్లీలోని డీపీఎస్ (ఢిల్లీ పబ్లిక్ స్కూల్) ఆర్కేపురంలో కొత్తగా ఏర్పాటు చేసిన క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవానికి విరాట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్కూల్ మీటింగ్‌లలో మాట్లాడటం తనకు కొంత కొత్తగా ఉందని చెప్పినప్పటికీ విద్యార్థులతో తన మనసులోని మాటలను పంచుకున్నారు. తాను కూడా ఒకప్పుడు ఇలాంటి దశ నుంచే వచ్చానని చెబుతూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. కోహ్లీ రాకతో ఆ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. జీవితంలో ఏదైనా సాధించాలంటే ముందుగా మన కలల పట్ల మనం నిజాయితీగా ఉండాలని విరాట్ కోహ్లీ విద్యార్థులకు హిత బోధ చేశారు. "మీరు ఏం చేయాలనుకుంటున్నారో దానిపై క్లారిటీతో ఉండండి. ఆ టార్గెట్ కోసం పూర్తి నిబద్ధతతో పని చేయండి. మీరు మీ పని పట్ల 100 శాతం నిజాయితీగా ఉన్నారో లేదో మీకు మాత్రమే తెలుస్తుంది" అని కోహ్లీ పేర్కొన్నారు. తాను చిన్న వయసులోనే క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్నానని, ఆ విషయాన్ని తన కుటుంబ సభ్యులకు, టీచర్లకు ఎంతో నిజాయితీగా వివరించానని ఆయన గుర్తుచేసుకున్నారు. ఏ రంగంలోనైనా క్లారిటీ ఉంటేనే అనుకున్నది సాధించగలమని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల అనేది కేవలం చదువుకునే చోటు మాత్రమే కాదని మంచి వ్యక్తులుగా ఎదిగే ఫ్లాట్‌ఫామ్ అని కోహ్లీ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా టీచర్లు తమ జీవితంలో కొంత భాగాన్ని విద్యార్థుల భవిష్యత్తు కోసం వెచ్చిస్తారని అటువంటి వారి పట్ల ఎంతో గౌరవం కలిగి ఉండాలని సూచించారు. నేర్చుకునే వాతావరణాన్ని, మీకు విద్యను నేర్పించే గురువులను గౌరవించినప్పుడే మీరు సరైన మార్గంలో పయనిస్తారని చెప్పారు. నేర్చుకోవాలనే తపన, వినే ఏకాగ్రత ఉంటేనే ఏదైనా సాధ్యమవుతుందని విద్యార్థులకు వివరించారు. కింగ్ కోహ్లీ చెప్పిన ఈ పాయింట్స్ విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేశాయి. తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ విరాట్ కొన్ని ఆసక్తికర విషయాలు చెప్పారు. తాను ఎనిమిదేళ్ల వయసు ఉన్నప్పుడే క్రికెట్ ప్రాక్టీస్ మొదలుపెట్టానని ఈ అకాడమీ తన జీవితంలో ఒక ముఖ్యమైన భాగమని తెలిపారు. ఇప్పటికీ సమయం దొరికినప్పుడల్లా తాను అకాడమీకి వస్తూనే ఉంటానని చెప్పారు. ఇక్కడ క్రికెట్ నేర్చుకోవడానికి వచ్చే పిల్లలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ అకాడమీ స్కూల్‌కు, ఇక్కడి క్రికెట్ సెటప్‌కు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కోహ్లీ తన ప్రసంగాన్ని ముగించారు. మరోవైపు ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ సరికొత్త రికార్డు సృష్టించారు. ఐపీఎల్ చరిత్రలో 9000 పరుగుల మార్క్ రికార్డును అందుకున్న తొలి ఆటగాడిగా విరాట్ మళ్లీ తానేంటో నిరూపించుకున్నాడు. సోమవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ ఈ రికార్డును అందుకున్నాడు. మరో హైలెట్ ఏమిటంటే తన క్రికెట్ ప్రయాణం మొదలైన గ్రౌండ్‌లోనే ఈ అపురూపమైన రికార్డు నమోదు చేయడం విశేషం. కింగ్ కోహ్లీ ఫామ్ చూస్తుంటే ఈ సీజన్‌లో మరిన్ని రికార్డులు బద్దలవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. గత ఏడాది సీజన్ ఐపీఎల్ ట్రోఫీని దక్కించుకున్న ఆర్?సీబీ ఈసారి కూడా అంతే పట్టుదలతో ఆడుతోంది.





# నా రీఎంట్రీని అడ్డుకుంటున్నారు..స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్

రిటైర్మెంట్‌ను పక్కన పెట్టిన స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ 2028 ఒలింపిక్స్‌లో పోటీపడతానని ఇప్పటికే ప్రకటించింది. రెజ్లింగ్‌లోకి తన పునరాగమనాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారంటూ తాజాగా ఆమె ఆరోపించింది. ఆసియా, వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ ట్రయల్స్ గడువు సమీపిస్తోన్న నేపథ్యంలో ఆమె జాతీయ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేసింది.నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లోకి తిరిగి రావాలని చూస్తున్నట్లు వినేశ్ ఫొగాట్ ప్రకటించింది. " నేషనల్ ఓపెన్ ర్యాకింగ్ టోర్నమెంట్‌లో పునరాగమనం చేయాలని ఆశిస్తున్నా. రిజిస్ట్రేషన్ తుది గడువు ఏప్రిల్ 30 వరకు ఉంది. కానీ రిజిస్టర్ చేసుకోవాలని ప్రయత్నిస్తుంటే గడువు ముగిసింది అనే సందేశం వస్తోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA








# పండుగాడి జర్నీకి 20 ఏళ్లు

### పోకిరీ విడుదలై సరిగ్గా రెండు దశాబ్దాలు

తెలుగు చలనచిత్ర చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టించిన 'పోకిరి' చిత్రం సరిగ్గా 20 వసంతాలను పూర్తి చేసుకుంది. సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం ఇదే రోజున 2006 ఏప్రిల్ 28న విడుదలైన ఈ సినిమా, అప్పటి వరకు ఉన్న తెలుగు సినిమా బాక్సాఫీస్ లెక్కలను పూర్తిగా మార్చివేసింది. ఈ చిత్రం సూపర్ స్టార్ మహేష్ బాబును మాస్ ప్రేక్షకులకు అత్యంత చేరువ చేయడమే కాకుండా, ఆయనను తిరుగులేని పవర్‌హౌస్‌గా నిలబెట్టింది. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మార్క్ మేకింగ్, పదునైన సంభాషణలు మరియు మహేష్ బాబు అల్టా మోడ్రన్ లుక్ కలిసి వెండితెరపై ఒక మ్యాజిక్ చేశాయి. దాదాపు రూ.12 కోట్ల పరిమిత బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, ఏకంగా రూ.66 కోట్లకు పైగా వసూళ్లను సాధించి అప్పట్లో 'ఇండస్ట్రీ హిట్'గా రికార్డు సృష్టించింది. కేవలం వసూళ్ల పరంగానే కాకుండా, సాంకేతికంగానూ ఈ చిత్రం సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది. ముఖ్యంగా మణిశర్మ అందించిన అద్భుతమైన సంగీతం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రతి థియేటర్లో వైబ్రేషన్స్ పుట్టించాయి. హీరోయిన్ ఇలియానాకు ఈ సినిమా ఓవర్ నైట్ స్టార్‌డమ్ తీసుకురాగా, విలన్‌గా ప్రకాష్ రాజ్ నటన సినిమాకు ప్రాణం పోసింది. సినిమా ప్రథమార్థం అంతా పండుగాడు అనే ఒక సాధారణ లోకల్ రౌడీగా కనిపించిన మహేష్ బాబు, క్లైమాక్స్ వచ్చేసరికి కృష్ణ మనోహర్ అనే అండర్ కవర్ ఐపీఎస్ ఆఫీసర్ అని రివీల్ అయ్యే సీన్ ప్రేక్షకులకు ఊహించని థ్రిల్ ఇచ్చింది. ఈ ఒక్క ట్విస్ట్ అప్పట్లో థియేటర్లలో సంచలనం సృష్టించడమే కాకుండా, సినిమాను మళ్ళీ మళ్ళీ చూసేలా ప్రేక్షకులను ప్రోత్సహించింది. 'ఎవడు కొడితే దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో వాడే పండుగాడు', 'ఒకసారి కమిట్ అయితే నా మాట నేనే వినను' వంటి డైలాగులు నేటికీ తెలుగు ప్రేక్షకుల నాలుకలపై నానుతూనే ఉన్నాయి.

# మైఖేల్ మూవీ వసూళ్ల సునామీ

దివంగత పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రతిష్ఠాత్మక బయోపిక్ 'మైఖేల్' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రికార్డులను తిరగరాస్తూ అంతర్జాతీయ స్థాయిలో సెన్సేషన్ సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ.2000 కోట్లు మిలియన్ల మార్కుకు చేరువలో ఉండగా, భారత మార్కెట్‌లోనూ మైఖేల్ జాక్సన్‌కు ఉన్న తిరుగులేని క్రేజ్‌ను చాటుతూ రూ.20 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. కింగ్ ఆఫ్ పాప్ మ్యూజిక్, ఐకానిక్ డ్యాన్స్ మూమెంట్స్ మరియు ఆయన జీవితంలోని లోతైన సంఘర్షణలను దర్శకుడు ఆంటోనీ ఫుక్వా వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించడంతో అంతర్జాతీయ ప్రేక్షకులతో పాటు భారతీయ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ పాత్రలో ఒదిగిపోయిన తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఆయన బాడీ లాంగ్వేజ్ మరియు డ్యాన్స్ విన్యాసాలు చూస్తుంటే సాక్షాత్తు మైఖేల్ జాక్సనే మళ్లీ తిరిగి వచ్చారా అన్నట్లుగా ఉందని విమర్శకులు సైతం కొనియాడుతున్నారు.




# శరవేగంగా కల్కి-2 షూటింగ్

### తమిళ నటుడు శింబు కూడా చేరినట్లు ప్రచారం

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసి వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. పురాణాల ఆధారంగా భవిష్యత్ నేపథ్యంలో సాగిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'కల్కి 2'ను మరింత భారీ స్థాయిలో తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. కథను మరింత లోతుగా, భావోద్వేగపూర్వకంగా తీర్చిదిద్దేందుకు దర్శకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. మొదటి భాగంలో చూపించిన ప్రపంచాన్ని విస్తరించి, కొత్త పాత్రలు, ఆసక్తికరమైన మలుపులతో సీక్వెల్‌ను రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు. తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం ఈ సీక్వెల్‌లో ఒక పవర్‌ఫుల్ స్పెషల్ పాత్ర ఉండబోతుందని, అది క్లైమాక్స్‌లో కీలకంగా మారుతుందని టాక్. ఆ పాత్ర కోసం తమిళ స్టార్ హీరో శింబును సంప్రదించినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన ఈ సినిమాలో నటిస్తే తమిళ మార్కెట్‌లో సినిమాకు మరింత బలం చేకూరే అవకాశముందని అంటున్నారు. మొదటి భాగం చివర్లో ప్రభాస్ పాత్రను కర్ణుడిగా చూపిస్తూ మేకర్స్ ఇచ్చిన ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. దీంతో సీక్వెల్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈసారి కథ ప్రధానంగా కర్ణుడి గతం, అతని గాథ, తిరిగి రావడం వంటి అంశాలపై నడుస్తుందని సమాచారం. బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఆయన మళ్లీ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతుండగా, బిజీ షెడ్యూల్ కారణంగా అభిమానులను కలవలేకపోయానని ఆయన తెలిపారు. ప్రభాస్ కూడా త్వరలో షూటింగ్‌లో చేరనున్నారని సమాచారం.ఇక మరో ముఖ్య ఆకర్షణగా కమల్ హాసన్ కూడా ఈ సీక్వెల్‌లో కనిపించనున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ చాలా ఏళ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుండడం విశేషం. ఇక ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్, జేడీ చక్రవర్తి కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. దీంతో 'కల్కి 2'కు భారీ తారాగణం సిద్ధమవుతోంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రైతుల హృదయాలు గెలుచుకున్న సొసైటీ ఉద్యోగి శీను



అక్షరకలం కోదాడ

కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు, అవకతవకలకు తావులేకుండా రైతులందరికీ సహాయ సహకారాలు అందించిన సెంటర్ ఇన్చార్జ్ శ్రీను, రామకృష్ణ లతో పాటు ఎర్రటి ఎండలో టెంట్ కింద ఎంతో ఓపికగా సేవలు అందించిన పత్తిపాక సుజాతను శుక్రవారం ఆ గ్రామంలోని రైతులు ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. రైతుల హృదయాలు గెలుచుకున్న శ్రీను రానున్న రోజుల్లో సొసైటీలో ఉన్నత పదవులు అందుకొని, ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, సకాలంలో ధాన్యం కాటా వేయడంలో సహకరించిన మేస్త్రి బుజ్జి, కార్మికులను అభినందించి వారికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటరామయ్య, పత్తిపాక శ్రీను, బండ్ల యాదయ్య, కన్నె రామకృష్ణ, పిట్టల సైదులు, పిట్టల శోభన్ బాబు, శీలం వెంకన్న లింగయ్య, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో ప్రతిభ చాటిన వరుణ్‌తేజ్ కు అభినందనలు



అక్షరకలం కోదాడ

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మోతే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న తిప్పని ఆంజనేయులు, జ్యోతిల కుమారుడు తిప్పని వరుణ్ తేజ్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. వరుణ్ తేజ్ 594 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. ఈ అరుదైన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం కటకమ్మ గూడెం రోడ్డులోని లిఖిత హోమ్స్ కాలనీ వాసులు విద్యార్థిని, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ విద్యార్థి కష్టపడి చదివిన తీరును అభినందించి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కిరణ్, పోకల వీరబాబు, ఉపేంద్ర చారి, రామయ్య, శ్యామ్, ఎంఎల్ఎన్ రెడ్డి, పత్తిపాక జనార్ధన్,మాజీ గ్రంథాలయ చైర్మన్ రహీం, డి వో ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో ప్రమాదవశాత్తు కార్మికుని మృతి

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం రోజున విషాదం

యాదాద్రి భువనగిరి అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామ శివారు లోని హనుమాన్ బిన్నీ మోడర్న్ రైస్ మిల్లులో శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఉత్తరప్రదేశ్ కు చెందిన కార్మికుడు మృతి చెందారు. హైడ్రాలిక్ సరిగ్గా పనిచేయక పోవడంతో, అది కార్మికుడి మీద పడడంతో కృష్ణ అనే కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న వలిగొండ పోలీసులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. మృతుని కుటుంబానికి 50 లక్షల పరిహారం అందించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# భువనగిరి మున్సిపల్ చైర్పర్సన్ కుమారుని పై కేసు నమోదు

## జంతు ప్రేమికులు చేసిన పిర్యాదు ఆధారంగా కేసు

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ల కుమారుని పై భువనగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భువనగిరి లో ఇటీవల వీధి కుక్కల బెడద ఎక్కువై పిల్లలపై కుక్కలు దాడులు చేయడం, కరవడం, ఏకంగా తారక రామ నగర్ లో కుక్కలు ప్రియాన్స్ అనే బాలుని కనుగుడ్డు పీకేసిన సంఘటన పై స్పందించిన మున్సిపల్ చైర్మన్ కుమారుడు అతని స్నేహితులతో కలిసి భువనగిరిలోని ఉప్పలమ్మ గుడి దారిలో, రెండు వీధి కుక్కలను పెద్ద పెద్ద కర్రలతో కొట్టి చంపినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై భువనగిరికి చెందిన సాధు జంతువుల హక్కుల కార్యకర్త, జంతు ప్రేమికులు ఏదులాపురం గౌతమ్, సీసీ ఫుటేజ్ ఆధారాలతో భువనగిరి పట్టణ పోలీసులకు 27 ఎప్రిల్ 2026 న పిర్యాదు చేశారు. దీంతో భువనగిరి పట్టణ ఎస్ఐ కే. లక్ష్మీనారాయణ, సెక్షన్ 325 బి ఎన్ ఎస్ -2023 ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సంఘటన పై పోలీసులు గోప్యంగా ఉంచడం వల్ల పట్టణంలో చర్చానీయాంశంగా మారింది.




# కార్మికుల పోరాటానికి ప్రతిబింబం మేడే

## మేడే పోరాట స్ఫూర్తితో 4 లేబర్ కోడ్ల రద్దుకై కార్మిక లోకం పోరాడాలి

## ఎమ్మెల్సీ సత్యం పిలుపు

అక్షరకలం నల్గొండ

చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని లక్షలాది మంది కార్మికులు రక్తం చిందించి చేసిన పోరాటానికి ప్రతిబింబమే మేడే అని, మేడే పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా



సమరశీల పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. 140వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో మేడే జెండాను ఎమ్మెల్సీ సత్యం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రధాని మోదీ కాలరాస్తున్నారని విమర్శించారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం కార్మికులు రక్తం చిందించారని, ఆ త్యాగాల ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా మేడేను కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లు తీసుకురావడం కార్మికుల హక్కులకు గొడ్డలిపెట్టు అని ఆరోపించారు.కొత్త లేబర్ కోడ్లతో పని గంటలు 12కు పెంచడం, సమ్మె హక్కును హరించడం, సామాజిక భద్రతను కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం జరుగుతోందని మండిపడ్డారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రలో భాగంగానే ఈ కోడ్లను తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికవర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, మేడే స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, దోపిడీ లేని సమాజ స్థాపనే మేడే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్





నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి, సహాయ కార్యదర్శి వి లెనిన్, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య, నాయకులు ముండ్ల ముత్యాలు,కోమటిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### కెసిఆర్ ప్రభుత్వంలో కార్మికులకు మేలు...

నేడు మే డే సందర్భంగా... నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి స్థానిక బీట్ మార్కెట్ వద్ద హమాలీ కార్మిక సంఘం, గడియారం సెంటర్ వద్ద ఆటో డ్రైవర్స్ యూనియన్ విభాగం ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.. కార్మికులంతా ఐక్యంగా ఉన్నప్పుడే తమ డిమాండ్లు నెరవేర్చుకోగలుగుతారని అందరూ కలిసి పనిచేయాలని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అనేక పథకాలతో కార్మికులకు మేలు చేకూర్చిందని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ కార్మిక వ్యతిరేక ధోరణి అవలంబిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, రావుల శ్రీనివాసరెడ్డి,కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, బొజ్జ వెంకన్న, నర్రా నిర్మల దండంపెల్లి సత్తయ్య, హమాలి సంఘం నాయకులు ఆచారి పిల్లి శంకర్, మల్లయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు కలగొని యాదయ్య ఎదుళ్ల వెంకన్న తదితరులు



పాల్గొన్నారు.

### హక్కుల పరిరక్షణకు ఏకం కావాలి..

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణం లోని ఎల్ఐసీ బ్రాంచ్ ఆవరణలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు వి. విజయ్ శంకర్,కార్యదర్శి బి. కన్నయ్య జండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను ఏ ప్రభుత్వం హరించరాదన్నారు. కార్యక్రమంలో క్లాస్-1 అధికారుల సంఘం ప్రతినిధి అమర్ సింగ్, డెవలప్‌మెంట్ అధికారుల సంఘం నాయకులు మల్లం రమేష్, ఏజెంట్ల సంఘం కార్యదర్శి వి. మల్లేశ్,లత, యూనియన్ నాయకులు సువర్ణరాణి, ప్రసాద్ రావు, రవికుమార్, సిబ్బంది నరేష్, రమేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

### న్యాయ విజ్ఞానం అవసరం.....

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో కోదాడలో న్యాయ విజ్ఞాన సదస్సును ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్, ఫస్ట్ ఏడియం జడ్జి మహమ్మద్ ఉమర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులను తెలుసుకోవాలని, చట్టపరమైన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, బార్ అసోసియేషన్ ట్రెజరర్ కోడూరు వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ జానీ పాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పెద్దబ్బాయి, బొడ్డుపల్లి శ్రీనివాస్, నవీన్ కుమార్, రంజాన్ భాష, హుస్సేన్, చిన్నబాబు, బి. గోవర్ధన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక లోకానికి అండగా ప్రజా ప్రభుత్వం

## ప్రభుత్వ విప్ వేముల వీరేశం

## మేడే వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అక్షరకలం నకిరేకల్

కార్మిక లోకానికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా నకిరేకల్ పట్టణంలో శుక్రవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, పట్టణంలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ మరియు గౌడ సంఘం వద్ద కార్మిక జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరేశం



మాట్లాడుతూ చికాగో పోరాట స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీలో కార్మిక సంఘాలను రద్దు చేస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ నిషేధాన్ని తొలగించి, సంఘం పెట్టుకునే స్వేచ్ఛను కల్పించారని గుర్తుచేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న 12 గంటల పని దినం వంటి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, తదుపరి విడతలో నకిరేకల్ టౌన్‌లో మరో 1,000 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉచిత విద్యుత్, , 500 రూపాయలకి గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రజా ప్రభుత్వానికి కార్మికులు, ప్రజలు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు మరియు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల రోజుల్లో రెండుసార్లు ప్రమాదం

## ప్రభుత్వ నిస్తేజంపై సిఐటియు ఆగ్రహం

## మేడే రోజున వెట్టిచాకిరీ..

## ప్రాణాపాయంలో కార్మికులు

## నోష్ ఫార్మాపై చర్యలకు డిమాండ్

## కలెక్టర్, ఎస్పీ తక్షణమే జోక్యం చేసుకోవాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు పరిధిలోని నోష్ ఫార్మా కంపెనీలో వరుస రియాక్టర్స్ పేలుళ్లు ఆందోళన కలిగిస్తున్నాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి. సలీంలు ఒక ప్రకటన లో తెలిపారు. శుక్రవారం నోష్ ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం జరిగి తొమ్మిది మంది కార్మికులు తీవ్ర గాయాల పాలై అందులో ఒకరి పరిస్థితి తీవ్రంగా ఉందని ఇది యాజమాన్య నిర్లక్ష్యం మూలంగానే నెలలో రెండు సార్లు పేలుడు జరిగయాని కార్మిక జీవితాలతో ఆటలాడుకుంటున్న కంపెనీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో లేబర్ అధికారులు, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించి వాళ్ల కుటుంబాల్ని ఆర్థికంగా ఆదుకోవాలని సిఐటియు నల్గొండ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని కోరుతోంది. వరుస ప్రమాదాలకు కారణమవుతున్న ఫార్మా ఇండస్ట్రీస్ ని జిల్లా కలెక్టర్, ఎస్పీ సందర్శించి కంపెనీలో ప్రమాదాలకు కారణమైన కారణాలను వెతికి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. నెల రోజుల వ్యవధిలోనే రెండుసార్లు పేలుళ్లు సంభవించడం పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. మేడే రోజు కార్మికులతో పని చేయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# కన్నతల్లిలా సేవలందిస్తున్న గ్రామీణ బ్యాంకులను కాపాడుకోవాలి

### సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ సుభాష్ రెడ్డి



యాదాద్రిభువనగిరి అక్షరకలం

తన పిల్లలకు కన్నతల్లి సేవ చేసినట్లు, గ్రామీణ బ్యాంకులు ప్రజలకు, రైతులకు అదే పద్ధతిలో సేవలందిస్తున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ సుభాష్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట లోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో గురువారం జరిగిన "నాగార్జున గ్రామీణ బ్యాంక్ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో" ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాగార్జున గ్రామీణ బ్యాంక్ లు ప్రజలకు స్నేహితునిగా, మార్గదర్శిగా పని చేసి 50 సంవత్సరాల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ లో తన స్థానం సుస్థిరం చేసుకుందని ఆయన అన్నారు. తాను కూడా ఒక వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వాడినని, గ్రామీణ బ్యాంక్ ఉద్యోగులు పల్లె ప్రజల జీవన విధానంలో భాగస్వాములుగా నిలిచి వారి మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని ఆయన అన్నారు. స్వర్ణ జయంతి వేడుకల్లో తానూ పాలు పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నాగార్జున గ్రామీణ బ్యాంక్ స్వర్ణోత్సవ ఉత్సవాల కార్యక్రమం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ప్రధాన మేనేజర్ సుశాంత్, నాబార్డ్ మాజీ ప్రధాన మేనేజర్ మోహనయ్య, సంగమేశ్వర బ్యాంక్ మాజీ చైర్మన్, రామచంద్రా రెడ్డి, మాజీ జనరల్ సెక్రటరీ గణపతి హెగ్డే, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజారావు, గోల్డెన్ జూబ్లీ వేడుకల చైర్మన్ ఎం. వీరయ్య, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంభం వెంకట్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్రె సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## డీ ఎల్ ఎస్ ఏ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై అవగాహన



యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు, గ్రామ ప్రజలకు కార్మిక చట్టాలు, సంక్షేమ పథకాలపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎస్ ఏ న్యాయ సహాయ న్యాయవాదులు బి. వెంకటేశం, ఎన్. రాజశేఖర్, న్యాయవాది రాసాల శ్రీకాంత్ లు కార్మిక సంక్షేమ చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు కార్మిక శాఖ నుండి గుర్తింపు కార్డ్ లు పొందాలని, "ఈశ్రమ్" వ్యవస్థను ఉపయోగించుకొని వివిధ రంగాల కార్మికులు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అసంఘటీత రంగం లోని కార్మికులకు కూడా చట్ట పరిధిలో హక్కులు కల్పించబడ్డాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చ బిక్షపతి గౌడ్, ఉప సర్పంచ్ సామల వినయ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంబాబు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరం ప్రారంభం



అక్షర కలం చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం నల్గొండ జిల్లా యువజన, క్రీడా శాఖ వేసవి శిక్షణ శిబిరం శిక్షకుడు గంగాపురం రాము ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరాన్ని ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సాగర్ల భాను శ్రీ బిక్షం, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ వాడపల్లి రవీందర్ హాజరై శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యం కలిగిస్తాయని తప్పకుండా ఆటలు ఆడడం వల్ల శరీర ఆరోగ్యం, నియంత్రిస్తుందని తెలిపారు క్రీడలు ఆడడం వల్ల శరీరంలో క్యాలరీల శక్తి వినియోగించుకోవడంతో ఎటువంటి అనారోగ్యం పాలు కాకుండా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల వల్ల శరీరంలో ఏర్పడిన ఒత్తిడిని తగ్గిస్తాయని ఏకాగ్రత , జ్ఞాన శక్తి మెరుగుపడతాయని తెలిపారు. క్రీడల వల్ల నిరంతరం లక్ష్యం వైపు పైనుంచి పట్టుదల ప్రతి ఒక్క విద్యార్థులు పెరుగుతుందని అన్నారు. అనంతరం క్రీడాకారులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొలగోని స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు, గ్రామ సెక్రెటరీ ఉపేందర్, చిట్యాల మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, వార్డు సభ్యులు జనపాల శ్రీను, మందుగుల పార్వతమ్మ, మెడబోయిన స్వాతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పిల్లల అక్రమ దత్తత చట్టరీత్యా నేరం .. సిడిపిఓ చంద్రకళ

అక్షరకలం దేవరకొండ

పిల్లల అక్రమ దత్తత నివారణ మరియు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన పెంచుకోవాలని సిడిపిఓ చంద్రకళ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎర్రరం గ్రామంలో అక్రమ దత్తత, బాల్య వివాహాలు మరియు సైబర్ క్రైమ్ అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ కీలక అంశాలను వివరించారు:పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం, లీగల్ మార్గంలోనే తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగే అక్రమ దత్తతలను ప్రోత్సహించడం నేరమని హెచ్చరించారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా వారి భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు.ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనిత, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో కిశోర బాలికలు పాల్గొన్నారు.



## శిశువులను చెత్తకుప్పలో వేయకండి.. ఉయ్యాలలో వేయండి-దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి



అక్షరకలం దేవరకొండ

తల్లిదండ్రులు పెంచలేని స్థితిలో ఉన్నా లేదా సామాజిక భయంతో శిశువులను చెత్తకుప్పల్లో, కాలువల్లో పడేసి ప్రాణాలు తీయవద్దని, అలాంటి శిశువుల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఉయ్యాల' (క్రెడిల్ రిసెప్షన్ సెంటర్)ను వినియోగించుకోవాలని దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని ఏరియా హాస్పిటల్, ఆర్టిసి బస్టాండ్లో అడాప్షన్ హెల్ప్ డెస్క్, ఉయ్యాల కేంద్రాలను సిడిపిఓ చంద్రకళతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్ రెడ్డి, సిడిపిఓ చంద్రకళ, డిసిపియు అంజలి మాట్లాడుతూ.. అనారోగ్యం కారణం గానో లేక ఇతర ఇబ్బందుల వల్ల శిశువులను భారంగా భావించే వారు వారిని అనాధలుగా వదిలేయకుండా ఈ ఉయ్యాల కేంద్రాల్లో అప్పగించాలన్నారు. ఇక్కడ వేసిన శిశువులను జిల్లా పరిధిలోని శిశు గృహకు పంపించి, ప్రభుత్వం వారి ఆలనా పాలన చూసుకుంటుందని తెలిపారు. పిల్లలు లేని దంపతులు ఎవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే, అట్టి వారికి లీగల్ గా, చట్టపరంగా దత్తత ఇచ్చే ప్రక్రియను చేపడతామని వారు వివరించారు. ఈ మానవతా కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, శిశు మరణాలు లేని సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రకాష్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ అంజలి, సిడిపిఓ చంద్రకళ, ఆర్టిసి డిఎం, సూపర్వైజర్లు విజయలక్ష్మి, కృష్ణ, మోతీలాల్ మరియు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థి "గేహాళ శ్రీ" ని అభినందించిన నాయకులు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

ఇటీవల ప్రకటించిన పదవతరగతి ఫలితాల్లో 560/600 మార్కులతో విజయం సాధించిన మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని నల్ల గేహాళ శ్రీ ని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ లు అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆత్మకూరు (ఎం) మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు, మాజీ విద్యా కమిటీ చైర్మన్, కీ శే నల్ల కృష్ణ స్వామి, కల్పన ల కుమార్తె నల్ల గేహాళశ్రీ మోటకొండూరు మండల కేంద్రము లోని మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. గేహాళ శ్రీ ఉన్నత చదువుల కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారన్నారు. తన తండ్రి కలలను నిజం చేయడానికి ఉన్నత విద్యాభ్యాసం కోసం కష్టపడి చదివి , మంచి మార్కులతో విజయం సాధిస్తానని గేహాళశ్రీ అన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల/ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి , ఉపాధ్యాయులు, విద్యార్థి గెహాళ శ్రీ ని అభినందించారు.



# "మధు కుటుంబానికి నేనున్నాను"...కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### డిప్యూటీ సీఎం భట్టి భరోసా

### దివంగత సిపీఆర్వో మధుసూదన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉప ముఖ్యమంత్రి

### ఆయన మృతి వ్యక్తిగతంగా నాకు తీరని లోటని వ్యాఖ్య

### కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన భట్టి.. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ఉన్నతమైన విలువలు, వృత్తి పట్ల అంకితభావం కలిగిన సిపీఆర్వో మారబోయిన మధుసూదన్ మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మిర్యాలగూడలోని మధుసూదన్ నివాసానికి



వెళ్లిన ఆయన, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మధు భార్య జ్యోతి, తల్లి పార్వతమ్మలతో మాట్లాడిన ఆయన, మధుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పాత్రికేయ విలువలకు మధు నిలువెత్తు రూపమని, సమాజం పట్ల ఆయనకున్న దృక్పథం ఎందరికో ఆదర్శమని కొనియాడారు.మధు మృతి ఆ కుటుంబానికే కాకుండా వ్యక్తిగతంగా తనకు కూడా తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో పనిచేస్తున్న మధు భార్య జ్యోతిని, కుమారుడి భవిష్యత్తు నిమిత్తం హైదరాబాద్ లేదా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాకు శాశ్వత ప్రాతిపదికన బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీటెక్ పూర్తి చేసిన మధు కుమారుడు వెంకట్ సూరజ్ భవిష్యత్తు బాధ్యత తనదేనని, కార్పొరేట్ సంస్థల్లో మంచి ఉద్యోగం వచ్చేలా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. దివంగత మధుసూదన్ కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని భట్టి విక్రమార్క తెలిపారు. ఆ కుటుంబానికి ఎటువంటి అవసరం వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వ్యక్తిగతంగానూ పూర్తి సహకారం అందిస్తానని ఆయన ప్రకటించారు. కాగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, తదితరులు ఉప ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# కార్మిక పక్షపాతి మన ప్రభుత్వం





## ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

## మే డే వేడుకల్లో కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన భట్టి విక్రమార్క

## చికాగో ఉద్యమ స్ఫూర్తి.. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా మన అడుగులు

## డిప్యూటీ సీఎం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

కార్మికుల హక్కులు, సంక్షేమాని కై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే డే) పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మే డే వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ మే 1 న మేడే వేడుకలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటారని, 145 సంవత్సరాలకు పూర్వం చికాగో నగరంలో కార్మికులు 8 గంటలు పని చేయాలని కోరుతూ ఉద్యమించారని, ఆ సందర్భంలో కార్మికులపై చేసిన దాడి లో రక్తం చిందిన సందర్భాలకు గుర్తుగా మే ఒకటో తేదీన కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారని తెలిపారు. భారత దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో కార్మికులు అణగారిన వర్గాల వారి హక్కుల రక్షణ, అభివృద్ధికి కృషి చేశారని, కార్మికుల సంక్షేమంపై వారి హక్కుల గురించి బ్రిటిష్ పరిపాలనలోని వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ దృష్టికి తీసుకువెళ్లారని, భారత దేశంలో సైతం కార్మికులు 8 గంటల పని చేసేలా కౌన్సిల్ వద్ద పోరాటం చేశారని తెలిపారు. అనంతరం స్వాతంత్రం సాధించుకున్న భారత దేశంలో రాజ్యాంగంలో కార్మికుల హక్కులు, చట్టాల రూపంలో కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దే అని అన్నారు. పురుష కార్మికులతో పాటు, మహిళలకు కూడా మొట్టమొదటిసారిగా మెటర్నటీ లీవ్ ను ఏర్పాటు రాజ్యాంగం ద్వారా పొందుపరిచారని, అలాగే ఇంట్లో పని చేసే వారికి కూడా మెటర్నరీ లీవ్ ఇచ్చే విధంగా హక్కులు కల్పించారని తెలిపారు. స్వాతంత్రం రాకముందు వైస్రాయ్ కౌన్సిల్ లో హిందూ కోడ్ బిల్ పొందుపరిచేందుకు పోరాటం చేశారని ,1955 హిందూ వివాహ చట్టం, 1956 హిందూ వారసత్వ చట్టం ద్వారానే మహిళలకు హక్కులతో పాటు, వివాహ హక్కు, ఆస్తి హక్కు వంటివి కల్పించబడ్డాయని తెలిపారు. కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు. అంతకుముందు ఉపముఖ్యమంత్రి వద్ద పిఆర్ఓగా పనిచేసిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన మధుసూదన్ ఇటీవల గుండె పోటుతో అకాల మరణం చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు మిర్యాలగూడ పట్టణానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి కి శాసనసభ్యుల క్యాంపు కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

## శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



మిర్యాలగూడ సమీపంలోని తుంగపాడు వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో తుంగపాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభోత్సవం పై సమావేశం నిర్వహించారు. గతంలో తుంగపాడు వద్ద చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయిన దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మిగిలిపోయిన చిన్న చిన్న మరమ్మతులు, ఇతర పనులను పూర్తి చేసి లబ్ధిదారుల ద్వారా గృహప్రవేశాలు చేయించేందుకు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆయా శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు .ముఖ్యంగా తాగునీరు, ఎలక్ట్రిసిటీ కనెక్షన్ వంటివి వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. తాగునీటికై బోర్ల ద్వారా సంపులు ఏర్పాటు చేయగా, మున్సిపాలిటీ నుండి సంపులలో నీరు నింపి నిరంతరం సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ,మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అంతర్గత సిసి రహదారులు, అప్రోచ్ రోడ్డు వేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో ప్రారంభం నుండి చివరి వరకు చెత్తను తొలగించి మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలన్నారు. మొత్తం 10 బ్లాకులలో ఎలక్ట్రికల్ వైరింగ్ శుక్రవారం పూర్తి చేయాలని,పనులు పూర్తయిన ఇళ్లకు తాళాలు వేసి తాళాలు కస్టడీలో ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే చివరి బ్లాగ్ లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి విషయమై పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని, అంతర్గత రోడ్లకు మట్టి వేసి పూర్తిచేయాలని పంచాయతీరాజ్ అధికారులను, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కాలనీ ప్రారంభోత్సవానికి అవసరమైన శిలాఫలకం, పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైతే 24 గంటలు పని చేసి రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలని చెప్పారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ త్వరలోనే తుంగపాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరుకానున్న దృష్ట్యా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తుంగపాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని, మిగిలిపోయిన పనులన్నీ వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. మిర్యాలగూడ ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఇతర అధికారులు, ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 01:**

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట, హాజీపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర



నిర్ణయించడం జరిగిందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



**మందమర్రి, మే 01 అక్షర కలం:**

ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ లు హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆది జాంబవ సంఘం గౌరవ అధ్యక్షులు తుంగపిండి శంకర్, అధ్యక్షులు కంబాల రాజనర్సు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్, ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు, ఉపాధ్యక్షులు తుంగపిండి శ్రీనివాస్, దాసరి ఎల్లారం, ఆసం కొమురయ్య, నాయిని శంకర్, అధికార ప్రతినిధి ఉప్పులేటి నరేష్, ప్రచార కార్యదర్శి కలవల సురేష్ లు పాల్గొన్నారు.

## మహమ్మద్ గౌస్ కు ఘన సన్మానం



**మందమర్రి, మే 01 అక్షర కలం:**

పట్టణానికి చెందిన మాజీ సింగరేణి ఉద్యోగి (వాల్ మెన్) త్వరలో హాజ్ యాత్రకు వెళు_న్న శుభ సందర్భంగా పట్టణంలోని రెండవ జోన్ లో గల మదీనా మజీద్ లో శుక్రవారం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మసీదు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ముస్లింలు హజ్ యాత్రను ఎంతో పవిత్రంగా భావిస్తారని, గౌస్ బాయ్ అల్లా ఆశీస్సులతో యాత్రను పూర్తి చేసి, అల్లా కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సదర్ ఎండి బషీర్, ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్, కమిటీ సభ్యులు ఎండి వలి హైదర్, ఎండి ఖాజా, ఎండి ఇస్మాయిల్, షేక్ మహమ్మద్ సాబ్, హైమద్ ఖాన్, మౌలానా, ఎండి ముజామిల్ హుస్సేన్, ఎండి అబ్బాస్, ఎండి మజార్ లు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మండలితో చల్లటి మజ్జిగ పంపిణీ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించిన 7వ వార్డు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్



**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్ శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మండలి ఆధ్వర్యంలో ఈరోజు శుక్రవారం చలివేంద్రమును గద్వాల మున్సిపాలిటీ పరిధిలో పిల్లిగుండ్ల కాలనీ నందు ప్రారంభించడం జరిగింది.మానవ సేవే మాధవ సేవగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు 7వ వార్డు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్ సూచించారు.ఈ వేసవికాలం అంతా కూడా చల్లటి మజ్జిగ ,చల్లటి నీరు పంపిణీ ఉంటుందని ఎండ తాకిడి నుంచి ప్రజలు తమను తాము రక్షించుకోవాల్సిందిగా వారికి సూచిస్తూ ప్రజా శ్రేయస్సుకు ప్రజాసేవకు ఎల్లవేళలా ముందుంటానని 7వ వార్డు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీష్ తో పాటు పాతపాలెం ఆనంద్ గౌడు , శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ మండలి ప్రసాద ఆచారి , ఉప్పరి రాజు , రఘు రామయ్య ఆచారి .కాలనీ వాసులు +.మధు,ఆటో నరసింహ,మహబూబ్ బాషా,ఎ.రమేష్,ఆర్ఎంపి నవీన్,బి.గోపాల్,దుబాయ్ రాజు,రామన్ గౌడ్, రియల్ ఎస్టేట్ వేణు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాలనీవాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ (యూజీ)--2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



జిల్లాలో మే 3, 2026 (ఆదివారం)న నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 పరీక్షను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లా పరిధిలోని 8 పరీక్షా కేంద్రాలలో మొత్తం 2,772 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.

# శిశువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు.

**ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మెరుగైన చికిత్స.**

**క్రాడిల్ బేబీ విభాగం ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

ఎవరూ లేని, వదిలివేయాలనుకున్న శిశువులను సంరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైల్డ్ సేఫ్టీ, ప్రొటెక్షన్, అడాప్షన్, ఆఫ్టర్ కేర్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో క్రాడిల్ బేబీ (ప్రతి శిశువుకు రక్షిత ఆశ్రయం) విభాగాన్ని జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఏర్పాటుచేసిన బాల భరోసా ప్రత్యేక వైద్య శిబిరంలో వివిధ సమస్యలతో చికిత్స పొందేందుకు వచ్చిన చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు.



వికలత్వం కలిగిన చిన్నారులకు అందిస్తున్న చికిత్స, ఇతర సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ చిన్నారులకు నిబంధనలను అనుసరించి సదరం సర్టిఫికెట్లను జారీ చేయడం జరుగుతుందని, తద్వారా వికలాంగ పెన్షన్ పొందేందుకు అవకాశం ఉందన్నారు. వ్యాయామం, ఇతర పద్ధతుల ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు నయం అయ్యేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. మహబూబ్నగర్ లోని డిఈఐసి ఆసుపత్రి నుంచి వారానికోసారి అక్కడి వైద్య సిబ్బంది గద్వాలకు వచ్చి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చికిత్స అందించేందుకు కృషి చేయాలన్నారు. వైద్య సిబ్బంది సూచనల మేరకు తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఎక్సర్సైజులు చేయించాలని తద్వారా పిల్లలు సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ సునంద, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, డిసిపిఓ నరసింహా, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి పురోగతి సాధించాలి

**అక్షర కలం జోగులంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసి సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాపు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మంజూరైన ఇళ్లు,గ్రౌండింగ్, పనుల పురోగతి,నిర్మాణ దశలు, ఇంకా



ప్రారంభం కాని ఇళ్లపై తీసుకున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలో చివరిస్థానంలో ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పురోగతిని వేగవంతం చేసి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళవారం, గురువారం ఎంపీడీఓలు క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి లబ్ధిదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు.ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకురాని వారి మంజూరీలను రద్దు చేసిన చోట, వారి స్థానంలో అర్హులైన కొత్త వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీలను సంప్రదించి ఆసక్తి కలిగిన అర్హులను గుర్తించాలన్నారు. మార్క్ అవుట్ నుంచి బేస్మెంట్, స్లాబ్ దశల ద్వారా ఇల్లు పూర్తయ్యే వరకు ప్రతి దశను కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తూ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరును ఎంపీడీఓలు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని సూచించారు. ఐహెచ్ఎల్ టాయిలెట్లకు సాంక్షన్ ఆర్డర్లు వెంటనే జారీ చేసి, ఇల్లు పూర్తయ్యే సమయానికి టాయిలెట్ నిర్మాణం కూడా పూర్తయ్యేలా అధికారులు లబ్ధిదారులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లింపులు జరగాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఓ ముసాయిదా బేగం,ఆయా మండలాల ఎంపీడీఓలు, హౌసింగ్ డి.ఈలు, ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 01:**

విద్యార్థి దశ నుండి విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని నూతన ఆవిష్కరణ దిశగా తమ మేధస్సును పెంపొందించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని జిల్లా సైన్స్ కేంద్రంలో జిజ్ఞాస ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి సైన్స్ శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ లతో కలిసి సందర్శించి ప్రయోగాల బోధన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండి సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న వేసవి సైన్స్ శిబిరం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో అపారమైన అనుభవం ఉన్న ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, జిల్లా సైన్స్ ఆక్టివిటీస్ రాష్ట్రంలోనే మంచి పేరుతో ఉందని, దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాల్లో జిల్లా విద్యార్థులు పాల్గొన్నారని, ఈ అభివృద్ధిలో జిల్లా విద్యాశాఖ, సైన్స్ కేంద్రం కృషి అభినందనీయమని తెలిపారు.




జిల్లా సైన్స్ కేంద్రం ఆధ్వర్యంలో జిజ్ఞాస మొబైల్ వ్యాన్ ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో ప్రయోగాలు నిర్వహిస్తూ విద్యా సంవత్సరం మొత్తం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవి సెలవులలో విద్యార్థులు సమయం వృధా చేయకుండా సైన్స్ పట్ల, సైన్స్ ప్రయోగాల పట్ల అవగాహన ఏర్పరచుకొని, నూతన ఆవిష్కరణల దిశగా వెళ్లేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని, ఉపాధ్యాయులు కృత్యాధార పద్ధతి ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు చేసిన పలు ప్రయోగాలను ఆసక్తిగా గమనించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, కొప్పుల తిరుపతి, రాజేశం, శ్రీ మూర్తి, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల రక్షణకు.. మరో పోరాటానికి సిద్ధం

**బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై సమరభేరి**

**రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా కదలాలి**

**పని గంటల పెంపును సహించం**

**కాంగ్రెస్ ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

మేడే స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్మిక చట్టాలను, హక్కులను రక్షించడానికి, పెరుగుతున్న ధరలను అరికట్టడానికి, కేంద్ర ప్రభుత్వం పని గంటల పెంపును నిరసిస్తూ అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఎర్రజెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో 18 గంటలు 16 గంటలు కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకునే వాళ్ళని ఈ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పనిదినం కోసం పోరాడి సాధించారని అన్నారు. ఆ సమయంలో కార్మికులపై పోలీసు కాల్పుల్లో మరణించిన కార్మికుని రక్తంలో తడిసిన బట్టలే ఎర్రజెండాగా ఎగురవేశారు. 1890 నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా మేడే నిర్వహించుకుంటున్నారని తెలిపారు. 1823లో మద్రాసు పట్టణంలో కార్మిక నాయకుడు సింగర్ వేలు మొట్టమొదటిసారిగా మేడేను నిర్వహించారని, ఆ అమరవీరులు పోరాడి సాధించిన ఎనిమిది గంటల పనిదినం నేడు భారతదేశంలో ప్రమాదానికి గురి అవుతుందని బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు, విద్యుత్ సంస్కరణలు, వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చిందని గుర్తు



చేశారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు అనేక సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేస్తూ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా చట్టాలు తెచ్చిందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున సమరశీలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో పాసిస్ట్ పార్టీ బిజెపి అధికారంలో ఉందని అది మతోన్మాదం పెంచి పోషిస్తున్నదని అధికారం కోసం మత ఉన్మాదం రెచ్చగొడుతుందని భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తేవాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. గతంలో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పట్టుదలతో చేపట్టిన సార్వత్రిక సమ్మె లక్షలాది మందితో కార్మిక కర్షక మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ బలమైన ఉద్యమాన్ని నిర్మించామని, ఇదే మాదిరిగా దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ సంఘాలు కార్మిక కర్షక సంఘాలు నిర్వహించే గ్రామీణ బందును జయప్రదం చేశారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో సమస్యల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధమవుతామని పాలకులు కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని లేనిచో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇటీవల కాలంలో డి లిమిటేషన్, మహిళ రిజర్వేషన్ బిల్లు లను లింక్ చేస్తూ అశాస్త్రీయంగా ప్రవేశపెట్టడాన్ని అన్ని ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించడంతో బిల్ వీగిపోయిందని చెప్పారు. చట్టసభలలో నియోజకవర్గాల పెంపు ఉత్తర దక్షిణ ఈశాన్య రాష్ట్రాల మధ్య కేంద్ర ప్రభుత్వం పంచాయతీ పెడుతుందని విమర్శించారు. ఒక సైంటిఫిక్ పద్ధతిలో నియోజకవర్గాల పెంపును ప్రతిపాదించాలని కోరారు. 2023లోనే పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్ ఆమోదించినప్పటికీ ఇప్పుడెందుకు ప్రవేశపెట్టాల్సి వచ్చిందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశంలో అనేక సమస్యలకి కేంద్ర ప్రభుత్వమే కారణమన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం లేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనిచో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తిరిగి అధికారం రాకుండా చూడడమే నేడు కార్మిక వర్గం, ప్రజల ముందున్న పెద్ద సవాల్ అని బిజెపి మతోన్మాదానికి, లేబర్ కోడ్స్, విద్యుత్ సంస్కరణలు, వి బి బి జి రామ్ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, ఎండి. సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలుపరాజు సైదులు, రవీందర్, శంకర్, పరిపూర్ణ చారి, లకపాక రాజు, కొండ అనురాధ, నర్సింహా, కందుల అశోక్, వెంకన్న, మట్టయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి 99 రోజుల కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

**ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం అవసరం.**

**నకిలీ విత్తనాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు.**

**డివిజన్ స్థాయిలోనూ ప్రజావాణి నిర్వహణ.**

**గూగుల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి సంబంధించి మే రెండవ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం గూగుల్ సమావేశంలో జిల్లాలోని అధికార యంత్రాంగంతో కలెక్టర్ మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పౌరులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. గృహ జ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా, రైతు



బీమా, ఇందిరమ్మ ఇళ్లు, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్దిదారుల వివరాలను ఈ సమావేశంలో తెలియజేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహారం, ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, తదితర కొత్త పథకాల గురించి కూడా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయి సమావేశాలు, వివిధ శాఖల వారోత్సవాల కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలతో ఛాయాచిత్ర ప్రదర్శన, ముఖ్యమైన శాఖల స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గస్థాయి కార్యక్రమాల్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు తమ పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను తరచు తనిఖీలు చేయాలని, నానో యూరియాపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకనుంచి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల నుంచి జిల్లా స్థాయి తర్వాతి డివిజన్ స్థాయి కేడర్ కలిగిన అధికారులు తప్పకుండా పాల్గొనాలని ఆదేశించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను అనుసరించి జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత లేకుండా చూడాలని, పశువులకు కూడా నీటి తొట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 4వ తేదీ నుంచి నిర్వహించే రైతు వారము కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని, అన్ని రైతు వేదికలలో రైతులకు పంటల మార్పిడి, నానో యూరియా వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలను వ్యవసాయ, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖల అధికారులు పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల మెరుగైన జీవన విధానానికి ప్రభుత్వం కృషి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 01:**

జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా పిల్లలలో ఏర్పడే జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, ఎదుగుదల అంశాలలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి మెరుగైన జీవన విధానం అందించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటుచేసిన బాల భరోసా కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేద వ్యాస్, ఆర్ఎంఓ శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలతో ఏర్పడే జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, ఎదుగుదల లోపాలను అధిగమించి పిల్లలకు మెరువైన జీవన విధానం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పిల్లలలో వ్యాధుల నియంత్రణ దిశగా వ్యాక్సినేషన్ అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న వారిని గుర్తించి సరైన వైద్య చికిత్స, పౌష్టికాహారం అందించడం ద్వారా సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు



చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రం నుండి పాఠశాల స్థాయి వరకు విద్యార్థుల ఎదుగుదలపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళ, శిశు ప్రత్యేక వారం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని 974 అంగన్వాడీ కేంద్రాలలో ఆర్బిఎస్ కే వైద్య బృందాలు పర్యటించి సుమారు 38 వేల 700 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి, ఇందులో 21 మంది పిల్లలను గుర్తించి వారికి సూపర్ స్పెషాలిటీ వైద్యులచే వైద్యం అందించడం జరుగుతుందని, 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్ ఇప్పించడం ద్వారా క్యాన్సర్ ను రాకుండా నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిడిపిఓలు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఆర్బిఎస్ కే వైద్యులు, బాలల సంరక్షణ విభాగం అధికారి ఆనంద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిసిసిలో 141వ, మేడే జెండాను ఆవిష్కరించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. జిల్లా నాయకులు.




**అక్షర కలం / ఇల్లందు.**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) ఇల్లందు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందులోని 12 సెంటర్లతో పాటు జిసిసి లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, టియుసిఐ జిల్లా, ఇల్లందు ఏరియా కార్యదర్శులు షేక్ యాకోబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు, పాయం ఎంకన్నలు పట్టణంలో ఎర్ర తోరణాల మధ్య అత్యంత కోలాహలంగా ఎర్రజెండాలను ఎగరవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ నల్లధనం వెనక్కి తేలేదని, జీరోఎకౌంట్లో 15 వేల రూపాయలు వేయలేదని పోరాడి సాధించుకున్న చట్టాలను మాత్రం రద్దు చేసిందని వారు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 4 లేబర్ కోడ్స్ ను అమలు చేయొద్దని, నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. అనంతరం ఆఫీసు నుండి ప్రదర్శనగా, భగత్ సింగ్ సెంటర్ వరకు, చేరుకొని ముగించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఏరియా ఉపాధ్యక్షులు వీరన్న, పిల్లి మల్లేష్ కొత్తపల్లి రఘు, బోళ్ల సీతారాములు బొల్లి రవి, దుర్గా మహేష్ సదా భారతి ఉమా రాజమ్మ స్వప్న, ఝాన్సీ కృష్ణవేణి ఉమా, దుర్గా బాబురావు లింగమూర్తి రాజేష్ రాజమ్మ మహేష్ వెంకటేష్, శ్యామ్ పాల్గొన్నారు.

# ఇల్లందు బొగ్గు బావుల్లో, వాడవాడల్లో అంగరంగ వైభవంగా ఘనంగా "మే డే" ఉత్సవాలు.

**ఇల్లందు / ఇల్లందు.**



సిపిఐ అనుబంధ సంస్థ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం 141 వ మేడే ఉత్సవాలను బొగ్గు గనులపై, కార్మిక వాడల్లో, సింగరేణి అన్ని శాఖల్లో, ఏఐటీయూసీ కార్యాలయల్లో ఎర్రజెండాలు ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పేదల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్రజెండా అని, ఎర్రజెండా ఎంత బలపడితే పేదలకు శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. సారయ్య, వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్,జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి బొప్పి శెట్టి సత్యనారాయణ,లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా సమితి సభ్యులు విజయలక్ష్మి నగర్ ఉపసర్పంచ్ తిలక్ నగర్ వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో బుద్ధ పూర్ణిమ వేడుకలు....



**అక్షర కలం/ పినపాక.**

మణుగూరు ఏరియా సామాజిక కార్యకర్తలు అంగోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో శుక్రవారంనాడు స్థానిక శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో బుద్ధ పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా కార్యక్ర మంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బుద్ధ పూర్ణిమ విశిష్టతను విశేషాలను రాధాకృష్ణ విద్యార్థులకు వివరించా రు.ఒకే రోజు మూడు సంఘటనలు గౌతమ బుద్ధుడు జన్మించడం,జ్ఞానోద యం పొందడం,మహాపరినిర్వాణం చెందడం ఈ మూడు వైశాఖ పౌర్ణమి నాడే జరిగాయి.అందుకే దీన్ని 'త్రిగుణ పౌర్ణమి'అంటారని అన్నారు. సందేశం"అహింసా పరమో ధర్మః" హింస చేయకుండా బ్రతకడం,పంచ శీల పాటించడం,ధ్యానం ద్వారా దుఃఖానికి కారణం తెలుసుకుని శాంతి మార్గంలో నడవమని బుద్ధుడు బోధించాడనీ విద్యార్థులకు అవగాహన కలిగించారు.కార్యక్ర మంలో భాగంగా అంగోత్ టాటా లాల్ బౌద్ధ ప్రతిమకు పువ్వులు సమర్పించి దీపజ్యోతి ని వెలిగించారు, బాల వెలుగు పాఠశాల నిర్వహకులు బి జగన్మోహన్ రెడ్డి,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం!

**అక్షర కలం/ పినపాక.**



మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా అధ్యక్షులు ఆర్.మధు సూదన్ రెడ్డి కార్మికులకు పిలుపుని చ్చారు. శుక్రవారం మే డే సందర్భంగా టి యు సి ఐ మణుగూరు ఏరియా కమిటీ ఆధ్వ ర్యంలో స్థానిక సంఘం కార్యాలయం, మున్సిపాలిటీ,పైలట్ కాలనీ, వంద పడకల హాస్పటల్, ఓసి 2,సాంబాయి గూడెం,బి టి పి ఎస్ తదితరచోట్ల జెండాలు ఎగరవేశారు.స్థానిక కార్యాలయం దగ్గర పాల్గొని జెండా ఎగర వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని,పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మే డే అని అన్నారు.1886 సంవత్సరంలో మే 1న శ్రామిక వర్గ,కార్మిక వర్గ పోరాట దినంగా పాటించాలని నిర్ణయించారన్నారు. కార్మికుల త్యాగంతో,రక్త తర్పణతో ఎరుపెక్కిన జెండానే సుత్తి కొడవలి జెండా,కార్మిక జెండా అన్నారు.ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగా నేడు ఎనిమిది గంటల పని దినం అమలవుతున్నది అన్నారు.˘నిగంటల పెంపుకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు వివిధ రంగాల వృద్ధులకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

# కలం కార్మికులే సమాజానికి దిక్సూచి

## పనిగంటలకు అతీతంగా ప్రజాసేవలో నిత్యం అంకితభావం

## మే డే సందర్భంగా (కలం కార్మికులు) జర్నలిస్టులకు శుభాకాంక్షలు

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం :సమాజానికి కళ్లు చెవుల్లా నిలిచే జర్నలిస్టులు పనిగంటలకతీతంగా ప్రజాహితానికి అంకితమై సేవలందిస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్– బీ – 2843) రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. మే డే దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలు గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా సాగాయి. ముందుగా జర్నలిస్టు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక బాధ్యత, ఒక త్యాగం, ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. సాధారణ కార్మికులకు ఎనిమిది గంటల పని పరిమితి ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం సమయం అనే పరిమితి ఉండదన్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా, ఆసుపత్రిలో బాధిత కుటుంబంతో ఉన్నా, సంఘటన స్థలంలో ఉన్నా.. ప్రజల కోసం ఎప్పుడైనా సిద్ధంగా ఉండాల్సిన వృత్తి జర్నలిజమని స్పష్టం చేశారు. కలం కార్మికులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని, వారి కృషి లేకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుకోవడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అపారమని, వారి అంకితభావం సమాజ అభివృద్ధికి పునాది అని కొనియాడారు. అయితే, ఇంతటి సేవలందిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన జీతాలు లేకపోవడం, అక్రిడిటేషన్ కార్డుల ఆలస్యం, ఇండ్ల స్థలాల లేమి, హెల్త్ కార్డుల అవసరం, పిల్లలకు ఉచిత విద్య, వృద్ధాప్యంలో భద్రత కోసం పెన్షన్లు ఇలాంటి కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే తమ హక్కులను సాధించగలరని, ఐక్యతే వారి అసలైన బలం అని పిలుపునిచ్చారు. కలం శక్తి ఒకటైతే సమాజాన్ని మారుస్తుందనే విశ్వాసంతో అందరూ ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. కలం కార్మికుల ఐక్యతే వారి బలం, వారి సేవే సమాజానికి వెలుగని అన్నారు.

**మధుసూధన్ కు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ఓ మధుసూదన్ ... జర్నలిస్టుగా ఖమ్మం జిల్లాలో అనేక సేవలందించారని, వారి అకాల మరణం జర్నలిస్టు లోకాన్ని కలచివేచిందని, మధుసూదన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మధుశ్రీ, అర్షద్, జిల్లా నాయకులు షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, టిబివిజిప అధ్యక్షులు ఫయాజ్, సెక్రటరీ గణేష్, కొమిరె నాగేశ్వరరావు, కె. కిరణ్, గోపీ, కొరకొప్పుల రాంబాబు, షకీల్, గోపాలకృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పీ డాక్టర్ వినీత్.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 01)**




ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ మే 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి: మక్తల్ సీఐ రామ్ లాల్



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే01 )**

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఖరా ఆదేశాల మేరకు 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మక్తల్ పోలీసులు మండలంలోని మంతన్ గోడ్ గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలకు లింగ వివక్షత నిర్మూలన, మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... మహిళలను ఎవరైనా వేధిస్తే చట్టప్రకారం కట్టిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో బాల్యవివాహాలు అరికట్టాలని ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇది బాలల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య అని తెలిపారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతుందని చెప్పారు. చట్టపరంగా అమ్మాయిల వివాహ వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయస్సులో వివాహం చేయకుండా, వారి చదువు మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలను ప్రోత్సహించి ఉన్నత విద్యను అభ్యసించేలా చేయాలని, వారి ఆశయాలను గౌరవించాలని పేర్కొన్నారు. అలాగే వృద్ధ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలని, కుటుంబ విలువలను కాపాడాలని తెలిపారు. మహిళలపై వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా వంటి నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి పోలీస్ సహాయం పొందాలని సూచించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సీఎస్ వీడియో కాన్ఫరెన్స్.....

**– రైతు వారం, నీట్ పరీక్ష, జనగణనపై సమీక్ష.....**

**మెదక్/ కొల్చారం మే 01 ( అక్షర కలం):-**




శుక్రవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం హైదరాబాద్ నుండి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వారం, నీట్ పరీక్ష, జనగణన, రెడ్‌క్రాస్ సభ్యత్వం తదితర అంశాలపై సీఎస్ రామకృష్ణారావు ఆయా శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఐడీఓసీ కార్యాలయం నుండి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయి....

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**



**మెదక్/ కొల్చారం మే01(అక్షరకలం):-**

10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ తర్వాత, ఉన్నత చదువుల కోసం సరైన స్ట్రీమ్ ఎంపిక 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సుకు హాజరైన కలెక్టర్ యువత సాధికారతకు కెరీర్ గైడెన్స్ ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువతకు కెరీర్ గైడెన్స్ పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ సంబంధిత యువతతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కెరీర్ గైడెన్స్ పై యువతకు పలు సూచనలు సలహాలు అందించారు. యువతకు కెరీర్ తాను ఎంచుకున్న రంగంలో నాణ్యమైన గుణాత్మక విద్య ద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించాలని ప్రతి విద్యార్థి జీవితంలో ఏదో ఒకసారి ఓటమి అనేది తలుపు తడుతుందని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు ఓటమి గెలుపుకు నాంది అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి మరలా కష్టపడి చదివి యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని. అన్నారు. విద్యార్థులు మరియు ఉద్యోగులు తమ ఆసక్తులు, నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వానికి తగిన సరైన వృత్తి మార్గాన్ని ఎంచుకోవడంలో సహాయపడే ఒక వ్యవస్థీకృత ప్రక్రియ. అని వివరించారు.ఇది సరైన కోర్సుల ఎంపిక, లక్ష్య నిర్దేశం, మరియు ఉద్యోగ అవకాశాలను గుర్తించడంలో మార్గనిర్దేశం చేస్తుందన్నారు.జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన కెరీర్ గైడెన్స్ శిక్షణ మీకు ఎంతగానో దోహదపడుతుందని మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోషించాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం కెరీర్ గైడెన్స్ యువత భవిష్యత్తుకు మార్గనిర్దేశంగా పనిచేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యువతీ యువకులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజు నియామకం....

**- కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇంచార్జి జిల్లా విద్యాధికారి యస్. రాజు.....**

**మెదక్/ కొల్చారం మే 01(అక్షర కలం):-**

శుక్రవారం ఇంచార్జి జిల్లా విద్యాధికారిగా ఎస్ రాజుబాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ గారిని పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు జరిగే ప్రత్యేక విద్యా వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి ,ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ,విద్యాశాఖ పర్యవేక్షకులు లక్ష్మీకాంత్ మరియు సమగ్ర శిక్ష అధికారులు నవీన్, రాజులు పాల్గొన్నారు.



అక్షరకలం

## సంగారెడ్డి జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతి : కలెక్టర్ ప్రావీణ్య

### అభివృద్ధి పథంలో జిల్లా పురోగతికి కృషి : నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనిదని ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రహదారులు, భవనాల ప్రత్యేక కార్యదర్శిగా ప్రావీణ్య బదిలీపై వెళ్లిన సందర్భంగా గురువారం రాత్రి కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆమెకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇదే వేదికపై నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌కు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని, బదిలీ పై వెళ్లిన కలెక్టర్ ప్రావీణ్య సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రావీణ్య మాట్లాడుతూ, తాను జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కింది స్థాయి ఉద్యోగి నుంచి ప్రతి శాఖాధికారి వరకు అందరూ సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో అందరి సహకారం ఎంతో కీలకంగా నిలిచిందన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించగలిగామని చెప్పారు. సంగారెడ్డి జిల్లాకు సమర్థవంతమైన అధికారి కలెక్టర్‌గా రావడం సంతోషకరమని, ఆయన నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అధికారులు ఇదే సమన్వయంతో నూతన కలెక్టర్‌కు సహకరించాలని సూచించారు. నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రావీణ్య జిల్లా కలెక్టర్‌గా తనదైన ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రావీణ్యతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఆమె సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, రెవెన్యూ, ట్రెసా. ఇనియన్.అధ్యక్షులు గంగాధర్.కిరణ్ కుమార్ టీఎన్జీఓ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధికి మరోసారి ముందుకు వచ్చిన అరబిందో ఫార్మా

జగ్గారెడ్డి వినతి మేరకు గతం లో 6 కోట్లతో 1000 మంది విద్యార్థులకు సరిపడా నూతన భవనం ఏర్పాటు

మరో వెయ్యి మందికి సరిపడా అదనపు తరగతి గదులు కావాలని అరబిందో చైర్మెన్ నిత్యానంద రెడ్డి ని

కోరిన జగ్గారెడ్డి

జగ్గారెడ్డి కోరిక మేరకు మరో

17 అదనపు తరగతి గదులు, ఆడిటోరియం షేడ్ నిర్మాణానికి ముందుకు వచ్చిన అరబిందో ఫార్మా

జగ్గారెడ్డి, నిర్మలతో కలిసి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను సందర్శించిన





అరబిందో డైరెక్టర్ సదానంద రెడ్డి

త్వరలో ప్రారంభం కానున్న పనులు

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

జగ్గారెడ్డి వినతి మేరకు సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ను అభివృద్ధి చేసేందుకు అరబిందో ఫార్మా మరోసారి ముందుకు వచ్చింది. గతం లో ఆరు కోట్ల తో 1000 మంది విద్యార్థులకు సరిపడా జి ప్లస్ వన్ భవనాన్ని అరబిందో ఫార్మా నిర్మించింది. సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేవలం సంగారెడ్డి నియోజకవర్గ విద్యార్థులే కాకుండా నారాయణ్ ఖేడ్, వికారాబాద్, బాన్స్ వాడ, పరిగి, జహీరాబాద్ ల నుండి విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారు. ఇంకా డిమాండ్ ఉన్నప్పటికీ పూర్తి స్థాయి లో సౌకర్యాలు లేకపోవడంతో అడ్మిషన్ లు ఇవ్వలేకపోతున్నారు. ఇదే విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన జగ్గారెడ్డి వెంటనే అరబిందో చైర్మెన్ నిత్యానంద రెడ్డి ని సంప్రదించారు. అవసరమైన సిఎస్సార్ నిధులు ఇవ్వాల్సిందిగా కోరారు. జగ్గారెడ్డి వినతి మేరకు అదనపు తరగతి గదుల తో పాటు ఆడిటోరియం ఏర్పాటు చేసేందుకు అరబిందో ఫార్మా ముందుకు వచ్చింది. అందులో భాగంగా జగ్గారెడ్డి, నిర్మల తో కలిసి అరబిందో డైరెక్టర్ సదానంద రెడ్డి బాలికల జూనియర్ కళాశాల ను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ సునీత తో సమావేశమయ్యారు. కళాశాల ఆవరణ లో ఉన్న ఖాళీ స్థలం లో మూడు అంతస్తుల్లో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని, త్వరలో బిల్డింగ్ ప్లాన్, కావాల్సిన అనుమతులు తీసుకుంటామని అరబిందో ప్రతినిధులు వివరించారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ... ఈ 17 తరగతి గదులు అందుబాటులోకి వస్తే మరో వెయ్యి మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వగలమని కళాశాల ప్రిన్సిపాల్ సునీత సంతోషం వ్యక్తం చేశారు. కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న జగ్గారెడ్డి, నిర్మల కు, అరబిందో యాజమాన్యానికి ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, నాయకులు, సంతోష్, కిరణ్ గౌడ్, కౌన్సిలర్ లు మహేష్, శ్రీకాంత్ గౌడ్ లు పాల్గొన్నారు.

## డీఎస్పీ గా పదోన్నతి పొందిన రాజిరెడ్డి ని అభినందించిన పోలీస్ కమిషనర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

సిటీ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ డీఎస్పీ గా ఉద్యోగన్నతి పొందిన సిహెచ్. రాజిరెడ్డి ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలిపారు.

## సిఐటియు,సిపిఐ.ఎం. ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు.



అక్షర కలం / భద్రాచలం

కేంద్రంలో ఎన్డీఏ అధికారం చేపట్టాక కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను మోదీ కాలరాశారని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ఆరోపించారు. మే డే స్ఫూర్తితో కార్మిక చట్టాల పునర్దన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏ జె రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం నూట నలభై వ మే డే ఉత్సవాలను పట్టణ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానికచంద్రావుభవనంలోసిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన కార్మిక సదస్సులో ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. మేడే నూట నలభై సంవత్సరాల చరిత్రలో ఇంత నిర్బంధం ఎప్పుడు ఎవరు చూసి ఉండరని అన్నారు. చట్టాల స్థానంలో కోడ్లను తీసుకువచ్చి కార్మికులు స్వేచ్ఛగా కార్మిక దినోత్సవం కూడా చేసుకోకుండా మోడీనిరంకుశంగాఅడ్డుపడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లోనే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పయనిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసికార్మికులతో పన్నెండుగంటలఎట్టిచాకిరిచేపిస్తున్నారని అన్నారు. చికాగో నగరంలో ఎనిమిది గంటల పనికోసంకార్మికులు తమప్రాణాలనుఅర్పించిసాధించుకున్నారని వారి స్ఫూర్తితోనే మేడే ఆనాడు ప్రారంభమైందని గుర్తు చేశారు. మరోసారి మే డే స్ఫూర్తితో నిరంకుశ మోడీ సర్కార్ కివ్యతిరేకంగాకార్మికులుఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా,,తెల్లం.వెంకట్రావు,



అక్షర కలం / భద్రాచలం

కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా భద్రాచలం మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు వారి కార్యాలయంనందుభద్రాచలంశాసనసభ్యులు డాక్టర్ వెంకటరావు జెండాఆవిష్కరించారుఅనంతరంభద్రాచల ఎమ్మెల్యేభద్రాచలంలో ఎలక్ట్రిషన్ మరియు పెయింటర్స్ కార్యాలయం వద్ద శాసన సభ్యులు డాక్టర్ తెల్ల వెంకటరావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాన్ టెన్నిస్ క్రీడలను ప్రారంభించిన. ఐటిడిఏ, పిఓ, బి.రాహుల్,



అక్షర కలం / భద్రాచలం



విద్యార్థులు ప్రతి రోజు క్రమం తప్పకుండా వారికి నచ్చిన క్రీడలలో పాల్గొంటే శారీరకంగా మానసికంగా ఒత్తిడికి గురికాకుండా మనసు ప్రశాంతంగా ఉండటమే కాక మెదడు చురుకుగా పనిచేసి జ్ఞాపక శక్తి తమ ఆధీనంలో ఉంటుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, విద్యార్థులకుసూచించారు. శుక్రవారం నాడు ఉదయంఐటీడీఏప్రాంగణంలో గిరిజన విద్యార్థులకు క్రీడల సమ్మర్ కోచింగ్ లో భాగంగా లాన్ టెన్నిస్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనవిద్యార్థులకువివిధక్రీడలతోపాటు ప్రత్యేకంగా లాన్ టెన్నిస్ క్రీడల్లో మెలకువలు నేర్పించుటకు ఇటువంటి క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. లాన్ టెన్నిస్ క్రీడలకు సంబంధించిన మెలకువలు సంబంధిత పిడి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలియజేసి వారితో కలిసి ప్రాక్టికల్గా క్రీడలలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. సంబంధిత పీడీలు ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులకు వారికి నచ్చిన క్రీడలతో పాటు తప్పనిసరిగా లాన్ టెన్నిస్ క్రీడలలో విద్యార్థులు పాల్గొనే విధంగా ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని వారి చేత ప్రతిరోజు సాధన చేయించాలని అన్నారు. విద్యార్థులు కోచులు, పిడీలు లాన్ టెన్నిస్ క్రీడలకు సంబంధించిన మెలకువలు ప్రాక్టికల్గా తెలియజేస్తున్నప్పుడు శ్రద్ధగా చూసి వారు చెప్పిన విధంగా క్రీడలలో పాల్గొంటే లాన్ టెన్నిస్ క్రీడలలో నిష్ణాతులు అయ్యి జాతీయ అంతర్జాతీయ క్రీడలలో కూడా పాల్గొని పతకాలు సాధించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అధికారి గోపాలరావు,పిడి వసంత్,కోచ్ అన్నం.వెంకటేశ్వర్లు, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు లో ఘనంగా కార్యకర్తల మధ్య అత్యంత కోలాహలంగా మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ పుట్టినరోజు వేడుకలు.

అక్షర కలం / ఇల్లెందు.

ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా అత్యంత కోలాహలం గా బిఆర్ఎస్ పార్టీ నాయకుల, శ్రేణుల మధ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ వెనుకబడ్డ ఇల్లెందు అభివృద్ధి కోసం అధికార పార్టీ ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చాక 70 సంవత్సరాలు గా వెనుక పడ్డ ఇల్లందు పట్టణ, నియోజకవర్గ దశ దిశను మార్చి అభివృద్ధిలో తన మార్కు ప్రదర్శించి ఇల్లందు నియోజకవర్గంలో మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు స్వీకరించి ఐదు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించారని, నియోజకవర్గంలో అసాధ్యం అనుకున్న పనులను కూడా సుసాధ్యం చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందించార ని వారు అన్నారు. రాష్ట్రంలో ఏ మహిళా ఎమ్మెల్యే తిరుగని విధంగా భానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు పట్టణ, నియోజకవర్గంలో అక్క అంటే నేనున్నాను తమ్ముడు, అన్న, చెల్లి అమ్మా అంటూ కాళ్లకు గజ్జ కట్టుకొని తిరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీలోని అన్ని శాఖల నాయకులు పార్టీ శ్రేణులు హరి ప్రియ నాయక్కు పూలే బొకేను అందించి శాలువను కప్పి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. మాజీ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఆశీస్సులతో మరోమారు ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు స్వీకరించాలని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం, సీనియర్ ముఖ్యనేతలు, యూత్ విభాగం, టౌన్ విభాగం, పార్టీ అనుబంధ విభాగం కార్యకర్తలు అభిమానుల పాల్గొన్నారు.



## నంది అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక

-సంచలనాత్మక కథనాలకు కేరాఫ్..

-నాడు డాక్టరేట్.. నేడు నంది అవార్డు..

--వెల్లువెత్తుతున్న అభినందనలు..

అక్షర కలం/ ఖమ్మం నగరం:

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ ఆనందో బ్రహ్మ స్వర్ణనంది పురస్కారం అవార్డుకి ఎంపికయ్యారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల మే 3వ తేదీన ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో జరిగే ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది పురస్కారం కార్యక్రమంలో మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ చేతుల మీదుగా ప్రధానం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట... జర్నలిజం వృత్తినే శ్వాసగా... నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం లక్షణం.. అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. నంది అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.



# కార్మిక హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే మార్గం

**జూలపల్లిలో ఘనంగా మే డే వేడుకలు**

**-- సర్పంచ్ గుండుమల్ల పద్మ పిలుపు**

**మహమ్మదాబాద్, మే 01.(అక్షర కలం) :**

ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే)ను జూలపల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 140వ మే డే వేడుకల సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండుమల్ల పద్మ సిపిఎం జెండాను ఆవిష్కరించగా, సిఐటియు జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు కే. కేశవులు ఎగరవేశారు. కార్మికుల ఐక్యతను ప్రతిబింబించే నినాదాలతో గ్రామం మార్మోగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సర్పంచ్ గుండుమల్ల పద్మ మాట్లాడుతూ... మే డేను కేవలం ఉత్సవంగా కాకుండా కార్మిక విముక్తి దినంగా భావించి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాల ఫలితమే మే డే ఆవిర్భావమని పేర్కొన్నారు. ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగించడం ప్రతి కార్మికుడి బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు కార్మిక వర్గానికి అనుకూలంగా లేవని విమర్శించారు. కార్మిక చట్టాల మార్పులు, సంక్షేమ పథకాల లోపాలు కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కార్మికులు ఐక్యంగా ముందుకు వచ్చి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు కే. కేశవులు మాట్లాడుతూ... కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి సంఘటిత శక్తి అవసరమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో కార్మిక సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, గ్రామ పెద్దలు, భవన నిర్మాణ కార్మికులు, మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివరగా కార్మికుల ఐక్యతకు సంకేతంగా నినాదాలు చేశారు.



# ఘనంగా బి ఎల్ టి యు జిల్లా కార్యాలయంలో మేడే జండావిష్కరణ



**అక్షర కలం సిద్దిపేట మే 01:**

ఈ రోజు తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంగం బి ఎల్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కడవేర్గు శ్రీహరి జండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితోటి కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమానికి బి ఎల్ టి యు రాష్ట్ర నాయకులు తలారి ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక వర్గ చట్టాలని అమలు చేయకుండా నిర్లక్ష్యంగ వ్యవహరిస్తున్న పాలకులపై మరొకసారి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్బంగా బి ఎల్ టి యు ఆధ్వర్యంలో వేంకటాపూర్, సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రశాంత్ నగర్, బుసపూర్, జిల్లా కార్యాలయం లో జండావిష్కరణలు జరిగాయాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ రంగం జిల్లా కార్యదర్శి గోసికొండ నర్సింలు, 14వ వార్డ్ నాయకులు శివరాత్రి శ్రీనివాస్, బి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డబ్బేట ఆనంద్, నాయకులు చంద్రం, భగవన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో నగరపు లక్ష్మీకుమారికి పీహెచ్.డీ.

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నగరపు లక్ష్మీకుమారి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'క్లోఫరాబైన్, డెసిటాబైన్, బెలినోస్టాట్, బోర్టెజోమిబ్ తయారీలో కీలక మధ్యస్థ పదార్థాలు, క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐ) సంశ్లేషణకు అధునాతన విధానాల'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ కుమారి చేసిన డాక్టరల్ పరిశోధన, కీలకమైన ఔషధ మధ్యస్థ పదార్థాలు, క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐల) సంశ్లేషణ కోసం వినూత్న, సమర్థవంతమైన వ్యూహాలను అందిస్తుందన్నారు. ఈ అధ్యయనం తేలికపాటి చర్య పరిస్థితులలో తక్కువ ఖర్చుతో కూడిన కారకాలను వినియోగించడం ద్వారా, పారిశ్రామిక వినియోగానికి అనువైన వేగవంతమైన, అధిక దిగుబడినిచ్చే, విస్తరించదగిన ప్రక్రియలను సూచిస్తోందని తెలిపారు. డాక్టర్ కుమారి పరిశోధన, క్యాన్సర్ నిరోధక మందుల అభివృద్ధికి గణనీయమైన అవకాశాలను అందించే ఆచరణాత్మక, పారిశ్రామిక-ఆధారిత సంశ్లేషణ పద్ధతులను పరిచయం చేస్తుందన్నారు. ప్రాణాలను కాపాడే ఈ చికిత్సా విధానాల తయారీలో ఎదురయ్యే కీలక సవాళ్లను పరిష్కరించడం ద్వారా, ఆమె పరిశోధన ఔషధ రసాయన శాస్త్రం, ఔషధ తయారీ పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని వెల్లడించారు.డాక్టర్ లక్ష్మీకుమారి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.డాక్టర్ కుమారి సాధించిన ఈ విజయం ఆమె అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుందని, క్యాన్సర్ చికిత్సల భవిష్యత్తుకు ఒక విలువైన తోడ్పాటును అందిస్తుందన్నారు.



# భవనాల సృష్టి కర్తలు భవన నిర్మాణ కార్మికులు

**మాజీమంత్రి హరీష్ రావు సహకారంతో ప్రభుత్వ భూమి కేటాయింపు చేసుకొని సంఘ భవన నిర్మాణానికి ఐదు లక్షల నిధులు ఇవ్వడం జరిగింది**

**మాజీమంత్రి హరీష్ రావు సహకారం భవన నిర్మాణ కార్మికులకు ఉంటది**

**కాముని శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు**

**అక్షర కలం సిద్దిపేట మే 01:**



ప్రపంచం అత్యంత సుందరంగా అందంగా తీర్చిదిద్దబడుతుంది. అంటే అందుకు భవన నిర్మాణ కార్మికుల శ్రమ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిన్నింటి అబ్బిరెడ్డి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ సర్పంచ్ ధర్మాజీపేట తిరుపతి రెడ్డి లు అన్నారు. మేడే సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని జెండా ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో భవన నిర్మాణం అత్యంత సుందరంగా అభివృద్ధి చెందుతుంది అంటే అందుకు భవనిర్మాణ కార్మికులు అని ఆ కట్టడాలలో వారి యొక్క శ్రమ వెలకట్టలేనిదని కానీ ప్రభుత్వాలు వారిని గుర్తించడంలో విఫలమైతున్నారని ప్రపంచానికి భవనాలు నిర్మించి ఇస్తున్న కార్మికునికి ఉండడానికి నీడ లేక ఎదురుచూసే పరిస్థితి ఉందని భవన నిర్మాణం కార్మికుల్ని గుర్తించి పక్క ఇల్లు నిర్మించుకోవడానికి ఒక్కొక్కరికి 10 లక్షలు ఇవ్వాలని ప్రమాద బీమా 20 లక్షల పెంచుతూ ఎఫ్ఆర్ కాపీ లేకుండా బీమా డబ్బులు ఆ కుటుంబానికి అందించాలని అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో భవన నిర్మాణ సంఘం కోసం ప్రభుత్వ భూమి తీసుకొని భవన నిర్మాణానికి ఐదు లక్షలు నిధులు కూడా ఇవ్వడం జరిగిందని భవన నిర్మాణం కోసం మరిన్ని నిధులు కేటాయించడానికి ప్రతిపాదనలు పంపించారని అన్నారు. ప్రభుత్వం కార్మికులకు ఇస్తున్నటువంటి లేబర్ కార్డును జీవిత కాలంగా ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలని మాటిమాటికి రెన్యువల్ చేసుకోవడంలో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి తెలియక రెన్యువల్ తేదీలు గుర్తులేక చేయించుకోవడంలో వారు ఇబ్బందులు పడుతున్న దృశ్య కారణం జీవిత కాలంగా ఉండేట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇట్టి కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక మండల అధ్యక్షులు చెరుకు నారాయణ కార్మిక నాయకులు ఉడుత ఐలయ్య, జేరిపోతుల శంకర్,ఇట్టబోయిన రవి,బత్తుల మల్లేశం, దొంతర బోయిన భూమయ్య,రాగిరి కనకయ్య, కొరవైన శ్రీనివాస్, మరియు అన్ని గ్రామాల అధ్యక్షులు మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...

**- కార్మికుల కష్టాలను గుర్తిస్తూ వారి సంక్షేమం కోసం....**

**- ప్రభుత్వం కట్టుబడి ఉంది.....**

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

**మెదక్/ కొల్చారం మే 01( అక్షర కలం):-**







శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు - 2026 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్,కార్మిక శాఖ సహాయ కమిషనర్ సాహితి, జడ్పి సీఈఓ ఎల్లయ్య తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ఆరంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్మికులకు సరైన సబ్సిడీలు, బీమా సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో కార్మిక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అన్ని సంఘాలు కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలకు సమగ్ర పరిష్కారంసాధ్యమవుతుందని తెలిపారు.అలాగే ప్రతి కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల సంక్షేమం, కర్మాగారాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మిక సంఘాల పాత్రపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించారు. అనంతరం కార్మికుల సాధనాలు, కార్యక్రమాల నివేదిక పోస్టర్స్ ను ఆవిష్కరించారు.కార్మిక శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో సంబంధిత పరిశ్రమల శాఖ యాజమాన్యం ఐ.టీ.సీ ఫ్యాక్టరీస్.సిబ్బంది కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శాసనమండలిలో కార్మిక గళం

**కార్మిక హక్కుల పరిరక్షణే ధ్యేయం**

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజం**

**ఘనంగా నల్లగొండలో మే డే వేడుకలు**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



కార్మికులు తమ హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్‌లో కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్కరించి, శ్రమశక్తి గొప్పతనాన్ని కొనియాడారు. సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటాల ఫలితమే మే డే అని గుర్తుచేశారు. ఈ ఏడాది ప్రతి జిల్లాలో అధికారికంగా మే డే వేడుకలను నిర్వహించడం విశేషమని పేర్కొన్నారు.?బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అన్యాయానికి గురవుతున్న కార్మికుల పక్షాన అధికారులు అండగా నిలవాలి. వివిధ రంగాల్లోని కార్మికులకు తక్షణమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు.

## సమస్యల పరిష్కారానికి హామీ...

కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తాను శాసనమండలిలో ప్రస్తావించి, వాటి పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని నెల్లికంటి సత్యం హామీ ఇచ్చారు. అనంతరం లేబర్, ఎంప్లాయ్‌మెంట్, ఫ్యాక్టరీస్, బాయిలర్స్ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. తమ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈ వేడుకల్లో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ ఆమర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ పి. అరుణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, ఉపాధి కల్పనాధికారి పద్మ, ఐటిఐ ప్రిన్సిపల్ నరసింహ చారి, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955